ప్రజాశక్తి

ఆదివారం 24 నవంబర్ 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

రాజధాని అమరావతికి సంపద సృష్టి

సిడ్కోతో భేటీలో మంత్రి నారాయణ

ప్రజాశక్తి - విజయవాడ : రాజధాని అమరావతిని సంపద సృష్టికి కేంద్ర బిందువుగా రూపొందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానం మేరకు సిటి అండ్ ఇండస్ట్రియల్ డెవలెప్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ మహారాష్ట్ర లిమిటెడ్ (సిడ్కో) ఆర్థిక వేత్తలు శనివారం ఏపీ సీఆర్డీఏ ప్రధాన కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరి నారాయణ, పురపాలక శాఖ కార్యదర్శి కె. కన్నబాబు, ఏపీ సీఆర్డీఏ కమిషనర్ కాటంనేని భాస్కర్, అదనపు కమిషనర్ మల్లారపు నవీన్‌తో భేటీ అయ్యారు. సిడ్కో ఎకనమిస్ట్ డాక్టర్ షేక్, విశ్రాంత ఎకనమిస్ట్ కళ్యాణ్కర్లు నవీ ముంబాయిలో చేపట్టిన భూ సమీకరణ, ఆర్థిక క్రమాన్ని గురించి అధికారులకు దశ్యమాధ్యమం ద్వారా వివరించారు. సిడ్కో ఏర్పడిన తరువాత భూ వినియోగం తద్వారా వచ్చిన ద్రవ్యంతో ఏర్పాటు చేసుకున్న ఆర్థిక బహత్తర ప్రణాళికను క్షేత్రస్థాయిలో వివరించారు. కొత్తగా ఏర్పాటయ్యే నగరానికి కావాల్సిన వనరుల రూపకల్పనపై సిడ్కోలో ఏర్పాటు చేసుకున్న ఆర్థిక క్రమ శిక్షణాంశాలపై చర్చించారు. సిడ్కో పరిధిలో వ్యాపార - వాణిజ్య రంగాల అభివద్ధి, ఉద్యోగ, ఉపాధి కల్పనలపై సిడ్కో పాత్రపై చర్చించారు. వీటికి సమాంతరంగా రోడ్డు- రవాణా వ్యవస్థ, కమ్యూనికేషన్ వ్యవస్థల అభివద్ధి, డిజిటల్ కనెక్టివిటీ తదితర అంశాలలో సిడ్కో స్థూలంగా అభివద్ధి చేసి ఆర్థిక మోడల్ సిటీగా తయారుచేసినట్లు వివరించారు. కొత్త రాజధాని నగరం స్వయంప్రతిపత్తి సాధనపై సుదీర్ఘంగా చర్చించారు. నవీ ముంబాయి బ్రాండ్ను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చేపట్టిన ప్రాజెక్టుల గురించి వివరించారు. ఆర్థిక కార్యకలాపాలకు దోహదం చేసే రోడ్డు, రైలు మార్గాల నిర్మాణాలు, విమానాశ్రయ అభివద్ధి నగర అభివద్ధిలో ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలు సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో డీటీసీపీ విద్యుల్లత, సిడ్కో మాజీ ప్లానింగ్ అధికారి ఏడీసీ అర్బన్ ప్లానింగ్ విభాగాధిపతి పి. సురేష్‌బాబు పాల్గొన్నారు.

సిడ్కో ప్రతినిధులతో సమావేశమైన మంత్రులు పి.నారాయణ, పురపాలక శాఖ కార్యదర్శి కె.కన్నబాబు, సిఆర్‌డిఏ కమిషనర్ కాటంనేని భాస్కర్, అదనపు కమిషనర్ నవీన్ తదితరులు

నందిగామ పోలీస్‌స్టేషన్

సిఎం చంద్రబాబు పై రాళ్లదాడి కేసులో నలుగురు అరెస్టు

వార్త మెయిన్‌లో

పారిశుధ్య నిర్వహణలో డ్రోన్ సర్వే లెన్స్‌పై శిక్షణ

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న డ్రోన్ సర్వేలెన్సులో భాగంగా శనివారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పారిశుధ్య సిబ్బందితో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ప్రతి సచివాలయం పరిధిలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరిచేందుకు డ్రోన్ సర్వేలెన్స్ ద్వారా సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో సర్వే ద్వారా గమనించిన వ్యర్థాలను తొలగించేందుకు 286 సచివాలయ శానిటరీ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో డ్రోన్ సర్వేలెన్స్ ద్వారా పారిశుధ్య నిర్వహణలో మెరుగు ఎలా పరచాలి, వ్యర్థాలను ఎంత త్వరగా తొలగించాలి సెక్రటరీలు, సానిటరీ ఇన్స్పెక్టర్ల సమన్వయం ఎలా ఉండాలి లాంటి అంశాలపై చర్చించారు. డ్రోన్ గమనించిన వ్యర్థాలను, డ్రోన్ పర్యవేక్షణ బందం వెంటనే సెక్రటరీలకు తెలియ పరచాలని, సంబంధిత సచివాలయం సిబ్బంది వెంటనే స్పందించి ఆ వ్యర్థాలను తొలగించాలని అన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ రామకోటేశ్వరరావు, డాక్టర్ బాబు శ్రీనివాసరావు, డ్రోన్ పర్యవేక్షణ బందం, సానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, సెక్రటరీలు పాల్గొన్నారు.

నేడు యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా ప్రథమ మహాసభ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా ప్రథమ మహాసభ ఆదివారం ఉదయం 9 గంటలకు నగరంలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, సుందరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మహాసభలో పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు, యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్, మాజీ ఎంఎల్‌సి బొడ్డు నాగేశ్వర రావు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌పి.మనోహర్ కుమార్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి.వి.కృష్ణ, సంజీవ రెడ్డి తదితరులు పాల్గొంటారు.

నేడు 'వక్ఫ్ బచావో' నిరసన సభ

ప్రజాశక్తి - విజయవాడ : లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యాన ఆదివారం ఉదయం 11 గంటలకు విజయవాడ ఎంబి విజ్ఞాన కేంద్రంలో 'వక్ఫ్ బచావో' నిరసన సభ జరుగుతుంది. ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, ఎపిసిసి అధ్యక్షులు వై.ఎస్.షర్మిల, పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు, మాజీ ఎంఎల్‌సి జల్లి విల్సన్, పలువురు ప్రజా సంఘాల నాయకులు పాల్గొంటారు.

బిజినెస్ ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణలో ఎపి ఛాంబర్ అధ్యక్షులు పొట్లూరి భాస్కరరావు, ప్రతినిధులు రాజశేఖర్, ముత్తవరపు మురళీకృష్ణ తదితరులు

29 నుండి బిజినెస్ ఎక్స్‌పో

ప్రారంభించనున్న సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని ఎస్ఎస్ కన్వెన్షన్ హాలులో ఈనెల 29వ తేదీ నుండి మూడు రోజులపాటు బిజినెస్ ఎక్స్‌పో - 2024 జరుగుతుందని ఎపి ఛాంబర్ అధ్యక్షులు పొట్లూరి భాస్కరరావు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దీనిని ప్రారంభిస్తారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్వర్యంలో జరిగే బిజినెస్ ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ శనివారం నగరంలోని ఛాంబర్ హాల్‌లో జరిగింది. ఈసందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ ఎక్స్‌పోలో వివిధ వ్యాపార సంస్థలు 100కి పైగా స్టాల్స్ ఏర్పాటు చేస్తాయని తెలిపారు. అలాగే వివిధ సంస్థలు తమ నూతన ఉత్పత్తుల ఆవిష్కరణతోపాటు వాటి పని తీరు గురించి తెలియజేస్తాయని వివరించారు. వ్యాపార రంగంలో సాధించిన ప్రగతి గురించి హాస్పిటల్ అండ్ టూరిజం, ఫుడ్ ప్రాసెసింగ్, రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగం, ఆటోమొబైల్, ఎంఎస్ఎం తదితర రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు మాట్లాడతారని తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణలో ఛాంబర్ జనరల్ సెక్రటరీ రాజశేఖర్, మాజీ అధ్యక్షులు ముత్తవరపు మురళీకష్ణ, ఛాంబర్ ప్రతినిధులు ప్రకాశరావు, తరుణ్ కాకాని, రాధిక, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

'ఉక్కుమనిషి నరసాయమ్మ' పుస్తకావిష్కరణ

● స్వాతంత్ర్య సమరయోధుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి సత్యానందయాజీ నివాళి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్వాతంత్ర సమరయోధురాలు రాంపిళ్ల నరసాయమ్మ మృతి దేశానికి తీరని లోటని స్వాతంత్ర్య సమరయోధుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి సత్యానందయాజీ అన్నారు. నరసాయమ్మ సంస్మరణ సభ విజయవాడ పాల ఫ్యాక్టరీ వద్ద ఉన్న ఆమె స్వగహం వద్ద శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా సత్యానందయాజీ ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఇండియన్ సివిలైజేషన్ గాంధీ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూపొందించిన 'ఉక్కు మహిళ నరసాయమ్మ' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సత్యానందయాజీ మాట్లాడుతూ నరసాయమ్మ మతితో దేశం గొప్ప స్వాతంత్ర్య సమరయోధురాలిని కోల్పోయిందన్నారు. నరసాయమ్మ జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం జాతీయ కార్యదర్శి రాంపిళ్ల జయప్రకాష్ మాట్లాడుతూ భారతదేశ అభివద్ధి కోసం ఆమె తన వంతు కషి చేశారని చెప్పారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖలో స్వాతంత్ర సమరయోధుల సమస్యల పరిష్కారం కోసం నరసాయమ్మ కషి చేశారని, ప్రధాని నరేంద్ర మోడీ దష్టికి తీసుకువెళ్లి స్వాతంత్ర సమరయోధులకు రూ.26 వేల పెన్షన్ వచ్చేలా కషి చేశారని వివరించారు. ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు గోళ్ల నారాయణరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం కూడా గోవాదీవుల విముక్తి పోరాటంలో నరసాయమ్మను జైలులో నిర్బంధించారని, ఆ సమయంలోనే ఆమె రాంపిళ్ల జయప్రకాష్‌కు జన్మనిచ్చారని చెప్పారు. ఆమె జీవితం ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ, రాంపిళ్ల గౌరీ శివశంకర్, కష్ణా జిల్లా సీనియర్ సిటిజన్స్ సంఘం జనరల్ సెక్రెటరీ మోతుకూరి వెంకటేశ్వరరావు, ఖమ్మంకు చెందిన సమరయోధులు వెంకటేశ్వరరావు, స్వాతంత్ర సమరయోధుల వారసుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన ఈగల మల్లేశం, పంజాబ్‌కు చెందిన ప్రిన్స్, ఇండియన్ సివిలైజేషన్ గాంధీ ట్రస్ట్ డైరెక్టర్లు తమ్మిన సోనియా, బైపిళ్ల చాముండేశ్వరి దేవి, తమ్మిన హనుమ, సయ్యద్ అప్పలస్వామి కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్‌లు రామయ్య , పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నరసాయమ్మకు నివాళులర్పించి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సత్యానందయాజీ

మహిళలపై హింసకు వ్యతిరేకంగా

25 నుండి 'సేఫ్' ప్రచారం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : యునెస్కో నవంబర్ 25ను మహిళలపై జరుగుతున్న హింస నిర్మూలనకు అంతర్జాతీయ దినంగా పాటిస్తున్న నేపథ్యంలో నగరంలో సేఫ్ కమిటీ పిలుపు మేరకు ఈనెల 25 నుండి డిసెంబర్ 10వ తేదీ అంతర్జాతీయ మానవ హక్కుల దినం వరకు పక్షం రోజుల పాటు ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నది. సోమవారం ఉదయం 11 గంటలకు స్థానిక మొగల్రాజపురం సిద్ధార్థ ఆడిటోరియంలో నాగార్జునా యూనివర్శిటీ జర్నలిజం విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.అనిత, సిద్ధార్థ లా కళాశాల ప్రిన్సిపాల్ జి.దివాకర్ బాబు, ఐలు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర రాజేంద్ర ప్రసాద్, సిద్ధార్థ మహిళా కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్, డైరెక్టర్ డాక్టర్ టి.విజయలక్ష్మి అతిథులుగా జరిగే సెమినార్‌తో ఈ కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. అనంతరం 10 కళాశాలల్లో విద్యార్థినీ విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ వర్క్‌షాప్‌లు, సదస్సులు, ప్రదర్శనలు వివిధ తేదీల్లో నిర్వహించనున్నారు.

పోలింగ్ బూతులను పరిశీలిస్తున్న వివేక్ యాద్, నిధి మీనా, ధ్యానచంద్ర, చైతన్యకుమార్

కొత్త ఓటర్ల నమోదుకు ప్రత్యేక శిబిరం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవటానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యాంపులో ప్రజలు పాల్గొనాలని చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ వివేక్ యాదవ్ అన్నారు. శనివారం ఉదయం మాంటిసోరి మహిళా కళాశాల, బిషప్ హజరయ్య పాఠశాలలోని పోలింగ్ బూతులను ఇంచార్జ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నిధి మీనా, సెంట్రల్ ఎలక్ట్రాల్ ఆఫీసర్ కమిషనర్ ధ్యానచంద్ర, ఈస్ట్ ఎలక్ట్రోల్ ఆఫీసర్ కే చైతన్యకుమార్‌తో కలిసి ఆయన పర్యటించారు. అక్కడ జరుగుతున్న ఓటర్ నమోదు శిబిరాన్ని పరిశీలించారు. ఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, సూపరిండెంటింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) పి.సత్యకుమారి, అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు, తాసిల్దార్లు, బూతు లెవెల్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

నేడు సిపిఎం తూర్పు నగర మహాసభ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మొగల్రాజపురం సున్నపుబట్టీల సెంటర్‌లోని పూలే అంబేద్కర్ భవన్లో (అమ్మ కళ్యాణ మండపం సమీపంలో) ఆదివారం ఉదయం 9 గంటలకు సిపిఎం విజయవాడ తూర్పు నగర మహాసభ జరుగుతుంది. ఈ మహాసభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు డి.కాశీనాథ్ పాల్గొంటారు.

VIJAYAWADA MUNICIPAL CORPORATION

TDR Scrutiny Committee meetings have been convened headed by Commissioner, Vijayawada Municipal Corporation in chamber of Commissioner the following applications are placed before the committee .As per Govt Memo No.2250050/M2/2023 Dt.30-11-2023.

MUNICIPAL CORPORATION, VIJAYAWADA
Agenda for the TDR Scrutiny Committee Meeting scheduled on 19-11-2024

Sl. No.	Name of the	Extent Site Owner	RDP (in Sq. Yds)	Document No Number
	CIRCLE-3			
1	Sri Md Jaseem Ansari S/o Md Jamsheed	108.88	02/2024/CIR CLE-3/VJA	Doc.No: 1655/1999, Link Doc.3392/1956
2	Smt Uzma Bgum W/o (Late) Md Sultan Mohiddin	171.11	02/2024/CIR CLE-3/VJA	Doc.No: 2771/1969, Link Doc.3392/1956
3	Sri Shaik Fareed @ Nasarath S/o Shaik Silar Saheb	97.78	02/2024/CIR CLE-3/VJA	Doc.No: 2768/1985, Link Doc.@1975, Dt:09-08-2002
4	Smt Jubeda Banu W/o (Late) Zainullbuddin	173.91	02/2024/CIR CLE-3/VJA	Doc.No: 2771/1969, Link Doc.3392/1956
5	Sri Md Abdul Yamin S/o Abdul Azeem	50.00	02/2024/CIR CLE-3/VJA	Doc.No: 3027/1998, Link Doc.3392/1956
6	Smt Raheemunnisa, W/o Syed Mukthar Basha	122.55	02/2024/CIR CLE-3/VJA	Doc.No: 2264/2001, 1429/2001, Link Doc.2470/1999
7	Smt Naseemunnisa W/o Abdul Razak	128.00	02/2024/CIR CLE-3/VJA	Doc.No: 2561/2007, 2984/2007 Link Doc.3392/1956
8	Sri Musunuru Subba Rao S/o Konaiah	35.22	06/2023/CIR CLE- 3/VJA/PAT	Doc.No: 6875/2021, Dt: 17-09-2021 Link Doc.397/2008
9	Smt Musunuru Rekha W/o Subba Rao	33.78	06/2023/CIR CLE- 3/VJA/PAT	Doc.No: 6873/2021, Dt: 17-09-2021 Link Doc.398/2008
10	Sri Atluri Lokeswara Rao S/o Venkata Ratnam	30.85	06/2023/CIR CLE- 3/VJA/PAT	Doc.No: 6827/2021, Dt: 23-08-2021 Link Doc.398/2008
11	Sri Atluri Lokeswara Rao S/o Venkata Ratnam	32.33	06/2023/CIR CLE-3/VJA/PAT	Doc.No: 6285/2021, Dt: 23-08-2021 Link Doc.3724/2008
12	Nadella Swarna Latha W/o Ramesh	12.77	13B	207/2007
13	Chennu Kasulamma W/o Ramanadham	37.22	14A	32/2003(Will Deed)
14	Chimata Naga Bala Bhavani D/o Nagababu	18.6	25A	1023/2008
15	Katakam lakshmi Naga Ratnam W/o Chenchu Narayana	16.33	31	880/1996 & 945/1996
16	Jonnadula Sambasiva rao S/o Subbarao	9.04	32	15315/2022
17	Anguluri suresh, S/o. Late Subba Rao	56.39	41	231/2009
18	Chilamkurthi pavan kumar s/o nageswra rao & chilamkurthi sowmya	34.58	63	11924/2021 & 9340/2021
19	Chilamkurthi pavan kumar s/o nageswra rao & chilamkurthi sowmya	26.25	64	1761/2021
20	1) Diwani Sunil Kumar S/o Santhilal Patel (Late) 2) Mithaben Patel W/o Hiralal Patel (Late)	10.67	79B	2154/2019, dt: 01-03-2019
21	Sunku Kiran Kumar S/o S.Ramakrishna	14.75	84	1963/2001, dt:17-02-2001
22	Vadde Gandhi Chowdary S/o Vadde Phani Krishna	11.83	87B	11/2000, dt: 03-01-2000
23	Thota Ranga Babu S/o Venkateswara Rao	30	110A	6853/2019, dt: 26-07-2019
24	Thota Naga Venkat S/o Srinivasa Sagar	30	110B	6853/2019, dt: 26-07-2019
25	Thota Bharath Kumar S/o Krishna Kishore	30	110C	6853/2019, dt: 26-07-2019
26	Gowri Ben Patel W/o Jagadesh Kumar Patel (late)	44.33	117A	766/2019, dt: 22/01/2019
27	Vithal Bhai Patel S/o Arjun Bahi Patel	44.33	117B	766/2019, dt: 22/01/2019
28	Bobba Prabhakar S/o Bobba Rama Chandrarao (late)	56.78	128A	41/2017, dt: 06-02-2017
29	Bobba Naga Venkata Aditya S/o Bobba Prabhakar	22.254	128B	41/2017, dt: 06-02-2017
30	Bobba Sai Krishna S/o Bobba Bhaskararao (late)	13.62	128C	41/2017, dt: 06-02-2017
31	Chepuri Sri Ramulu S/o Chepuri Venkaiah	34.94	131	5077/1992, dt: 07-09-1992

Hence any Suggestions/Objections for the issue of TDR Bonds for the above said applications to this office i.e Circle-III, VMC main office with in 15 days if not received further action will be continued for the issue of TDR Bonds.

రాజధాని రైతుల రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లకు

ప్రత్యేక రిజిస్ట్రేషన్ కేంద్రాలు

సిఆర్‌డిఎ అదనపు కమిషనర్ నవీన్

ప్రజాశక్తి - విజయవాడ : రాజధాని అమరావతి నిర్మాణం కోసం రైతులు స్వచ్ఛందంగా తమ భూములను ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సీఆర్డీఏ)కు భూ సమీకరణ పథకంలో ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారని ఏపీ సీఆర్డీఏ అదనపు కమిషనర్ మల్లారపు నవీన్ తెలిపారు. అమరావతి నిర్మాణానికి భూములిచ్చి గతంలో రిటర్నబుల్ ప్లాట్లు అందుకోని రైతులకు శనివారం విజయవాడ ఏపీ సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో ఈ - లాటరీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధాని రైతుల సహకారంతోనే ప్రజా రాజధాని సాధ్యపడుతుం దన్నారు. రైతులు భూ సమీకరణకు ఆసక్తి చూపటం ద్వారా ఈ ప్రక్రియ విజయవంతంగా జరుగుతోం దన్నారు. రాజధాని నిర్మాణానికి భూములి వ్వటం ద్వారా అమరావతి ప్రాంతం అభివద్ధి చెంది రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. రిటర్నబుల్ ప్లాట్లు పొందిన రైతులకు సౌకర్యవంతంగా అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది రిజిస్ట్రేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసిందని తెలిపారు. లాటరీలో ప్లాట్లు పొంది ప్రొవిజినల్ సర్టిఫికెట్లు అందుకున్న వారం రోజుల లోపు సంబంధిత రిజిస్ట్రేషన్ కేంద్రాలకు వెళ్లి రైతులు రిజిస్ట్రేషన్ క్రతువును పూర్తిచేసుకోవాలని కోరారు. భూములిచ్చిన రైతులకు దశల వారీగా రిటర్నబుల్ ప్లాట్లు కేటాస్తామని స్పష్టం చేశారు. ఈ - లాటరీకి హాజరైన రైతులకు అదనపు కమిషనర్ నేతత్వంలో ఆన్లైన్ ర్యాండమ్ సిస్టమ్ ద్వారా నివాస, వాణిజ్య ప్లాట్లకు తొలుత ట్రయల్ రన్ వేసి తరువాత ప్రత్యక్ష లాటరీ ప్రక్రియను చేపట్టారు. ఈ - లాటరీలో ప్లాట్లు పొందిన రైతులకు భౌగోళికంగా వారికి ప్లాట్లు ఎక్కడా కేటాయించబడ్డాయో వివరించడానికి ప్రత్యేకంగా జిఐఎస్ సిబ్బంది, గ్రామ సర్వేయర్లను నియమించామని చెప్పారు. కష్ణాయపాలెం, నవులూరు- 1, 2, బోరుపాలెం, నెక్కల్లు, తుళ్లూరు 1, 2, వెలగపూడి, మందడం - 1, 2, నిడమర్రు- 1, 2, అనంతవరం గ్రామాలకు సంబంధించి 37 మంది రైతులకు 120 నివాస, 49 వాణిజ్య ప్లాట్లను అందజేశారు. ఈకార్యక్రమంలో ఏపీ సీఆర్డీఏ ల్యాండ్స్ డైరెక్టర్ బి.ఎల్.ఎన్. రాజకుమారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వి.దేవిద్రాజు, జి.భీమారావు, పద్మావతి, రవీంద్ర, గుంటూరు కలెక్టరేట్ ఎస్డీసీ లక్ష్మీకుమారి, తహశీల్దార్ అరుణాదేవి ఇతర అధికారులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

F.D. No : 09/2021
IN
O.S. No: 04/2006

భీమనాదం రుక్మిణమ్మ .... పిటిషనరు
Vs
గడియం రాములమ్మ మరికొందరు.... రెస్పాండెంట్లు

To
R4) ఓరుగంటి రవీంద్రబాబు
S/o మాల కొండయ్య, భవానిపురం, విజయవాడ.

పై నంబరు పిటిషన్‌ను పిటిషనరు O.S. No:04/2006 దావాలో ఫైనల్ డిక్రీ పాసు చేయమని కోరుచూ పిటిషన్ దాఖలు చేసి మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయు చున్నారని శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులతో మీకు తేది :30-12-2024 న ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు పైకోర్టు వారి ఎదుట స్వయముగా గాని, వకీల్ ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనేది. లేనిచో పిటీషన ను మీ పరోక్షంగా తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

మోతుకూరి సుభాష్ బాబు
మురకొండ చంద్రశేఖర్
అడ్వకేట్స్, అద్దంకి

డాక్యుమెంట్ పోయినది

మా క్లయింటు, తెలంగాణారాష్ట్రం, ఖమ్మంజిల్లా, సత్తుపల్లి మండలం, సదాశివునిపాలెం కాపురస్తులు తుంబూరు రఘుపతిరెడ్డి గారి కుమారుడు దామోదర రెడ్డి గారి సంజాయిషీతో ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా -

నా క్లయింటు తన అల్లుడు గారు అయిన ఎన్.టి.ఆర్.జిల్లా, తిరువూరు మండలం, తిరువూరు కాపురస్తులు ప్రస్తుతము యు.ఎస్.ఎ. కాపురస్తులు అయిన గొర్ల వెంకట్రామిరెడ్డి గారి కుమారుడు శ్రీనివాసరెడ్డి గారికి ఎన్.టి.ఆర్.జిల్లా, తిరువూరు మండలం, నడిం తిరువూరు రెవిన్యూ గ్రామములో ఆర్.యస్.నెం. 164 దాఖలా 881.7 చ.గ.ల నివేశన స్థలము వున్నది. సదరు స్థలము లోగడ వారి తల్లిదండ్రులు ఇరువురు మరణానంతరము సదరు ఆస్థిని వారి సోదరి అయిన వంగా శ్రీనివాస్ గారి భార్య వంగా విజయలక్ష్మి గారు ది. 16.03.2023వ తేదీన వ్రాయించి తిరువూరు స.రి. ఆలో 1వ పుస్తకము ద.నెం. 1697రు గా రిజిష్టీకాబడిన హక్కువిడుదల దస్తావేజు రీత్యా నాఅల్లుడుగారికి సంక్రమించి యున్నది. ఇట్లుండగా సదరు హక్కు విడుదల దస్తావేజుకు లింకు దస్తావేజులు అయిన ది. 09.10.1979 వ తేదీన ద.నెం. 1776/1979 రున్నూ మరియు ది. 09.10.1979వ తేదీన ద.నెం. 1777/1979 రు గా రిజిష్టీకాబడిన విక్రయ దస్తావేజు లను నేను ఫోటోస్టాట్ తీయించు నిమిత్తము తీసుకుని ఏ.కొండూరు మండలం, ఏ. కొండూరులోని ఫోటోస్టాట్ సెంటర్కు వెళ్ళుచుండగా మార్గమధ్యలో సదరు రెండు లింకు దస్తావేజులు అనగా ద. నెం. 1776/1979, 1777/1979 లు ఎచ్చటనో జారిపోయినవి. నేను వెంటనే చుట్టు ప్రక్కల విచారించిననూ ప్రయోజనము కనిపించియుండలేదు. సదరు లింకుదస్తావేజు ఒరిజినల్ ఎంతవెతకిననూ ప్రయోజనము కనిపించ లేదు. సదరు దస్తావేజు ఎవరికైననూ దొరికిన ఎడల ఈ క్రింది చిరునామాకు ఇవ్వగలరు.

కె.వి.ఆర్.ఎన్.ముత్యప్రసాద్,
అడ్వకేట్ & నోటరీ, తిరువూరు.

ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలి

ఫల, పుష్ప ప్రదర్శనలో ఎంపి కేశినేని శివనాథ్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో విజయవాడ నగరపాలక సంస్థ, అర్బన్ గ్రీనరీ, ఉద్యానవన శాఖ సహకారంతో పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డులోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఫల, పుష్ప ప్రదర్శన-2024ను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ శనివారం సందర్శించారు. ఆయనకు సంస్థ నిర్వాహకులు స్వాగతం పలికారు. ఎంపి కేశినేని శివనాథ్ మొక్కను నాటారు. అలాగే ఈ ప్రదర్శనల శాలలో వెస్ట్ మెటీరియల్‌తో విద్యార్థులు తయారు చేస్తున్న వస్తువులను తిలకించారు. నేచురల్ ఫార్మింగ్ పద్ధతిలో పండించిన పూలు, పండ్లు, కూరగాయల స్టాల్స్‌ను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రదర్శన శాలలో అందుబాటులో వున్న దేశీయ, అంతర్జాతీయ పూలమొక్కలు, పలు రకాల పండ్ల మొక్కలు, గార్డెన్ అలంకరణ వస్తువులు, ఆర్గానిక్ ఎరువులు, ఆర్గానిక్ ఆహార పదార్థాలు గురించి రోజ్ సొసై టీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు ఎస్.ఉషారాణి ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సెక్రటరీ జి.లక్ష్మీ, ఇన్చార్జ్ పద్మప్రియ, మీడియా కో-ఆర్డినేటర్ అబ్బూరి రత్న లక్ష్మీ, రోజ్ కమిటీ సభ్యులు అట్లూరి సుమ, లక్ష్మీ తులసీ, సీతామహాలక్ష్మీ, ఉమా, ఛాయ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం విమానాశ్రయం పాత గేటు ఎదుట ఆర్టిఓ ఆఫీస్ వద్ద జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో క్లీనర్ మృతి చెందగా, ముగ్గురు తీవ్ర గాయాలకు గురయ్యారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం ఏలూరు నుంచి విజయవాడ వైపు వెళుతున్న కంటైనర్ లారీ విమానాశ్రయం పాత గేటు వద్దకు రాగానే అదుపుతప్పి డివైడర్ను ఢీ కొట్టి గాల్లో ఎగురుకుంటూ రోడ్డు అవతల పక్కకు దూసుకెళ్లింది. అదే సమయంలో విమానాశ్రయం నుంచి ప్రయాణికులతో గన్నవరం వైపు వస్తున్న ఆటోను బలంగా ఢీకొట్టింది. లారీ గాల్లో ఎగిరిన సమయంలో భయపడిన క్లీనర్ మాగంటి వీరబాబు, (27) లారీ క్యాబిన్ నుంచి సడన్గా కిందకు దూకి వేయడంతో రోడ్డు మీద పడిపోయాడు. అదే సమయంలో లారీ టైర్లు అతని మీద గుండా వెళ్లడంతో శరీరం నుజ్జునుజ్జు అయి మరణించాడు. ఆటోలో ప్రయాణిస్తున్న ఎం చందు, టీ ప్రభాస్,, కే లక్ష్మీ లు తీవ్ర గాయాలకు గురయ్యారు. ట్రాఫిక్ పోలీసులు వేరే వాహనాల్లో వారిని గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. మతుడు వీరబాబు శవాన్ని మార్చురీకి తరలించారు. పోస్టుమార్టం తర్వాత శవాన్ని వారి బంధువులకు అప్పగించారు. ఎస్సై శివప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గాయపడిన వారంతా తణుకు చెందినవారుగా తెలిపారు. మతుడు వీరబాబు విజయవాడకు చెందిన వాడుగా చెప్పారు.

మృతిచెందిన వీరబాబు

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి సాయం

ప్రజాశక్తి-మోపిదేవి : అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటామని నియోజకవర్గ యువనాయకులు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ అన్నారు. మోపిదేవి మండలం కోసూరు వారిపాలెం గొల్లపాలెంలో ఇటీవల దేవనబోయిన వీర రాఘవులు ఇల్లు షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా కాలిపోగా శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రమాదంలో కాలిపోయిన ఇంటిని పరిశీలించారు. బాధితులకు గ్రామీణ యువజన వికాస సమితి తరపున నూతన వస్త్రాలు, దుప్పట్లు అందచేశారు. జనసేన పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో రూ.13,200లు ఆర్థిక సహాయం, బియ్యం, కూరగాయలను వెంకట్రామ్ చేతులమీదుగా అందచేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోపిదేవి శాఖ తరపున

వంట పాత్రలు, హైజినిక్ కిట్ అందచేశారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన మండల అధ్యక్షులు నడకుదుటి జనార్దనరావు, పూషడపు రత్నగోపాల్, మండల ఉపాధ్యక్షులు భోగిరెడ్డి సాంబశివరావు, రెడ్ క్రాస్ మోపిదేవి శాఖ చైర్మన్ యర్రంశెట్టి సుబ్బారావు, వైస్ చైర్మన్ రిమ్మనపూడి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న ఖాతాదారులు

సొమ్ము జమ చేయాలని ధర్నా

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఖాతాదారుల సొమ్ము గోల్‌మాల్ సంఘటనపై మండలంలోని విన్నకోట పోస్టల్ డిపాజిటర్దారుల సొమ్ము పాస్‌పుస్తకాల్లో నమోదు చేయాలని కోరుతూ శనివారం సాయంత్రం ధర్నా చేపట్టారు. మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విన్నకోట పోస్ట్ ఆఫీస్‌లో ఖాతాదారుల సొమ్ము గోల్‌మాల్ ఆయన సొమ్మును అధికారులు వెంటనే ఖాతాదారుల అందజేసి న్యాయం చేయాలని కోరారు. ఈ ధర్నాలో సిపిఎం పార్టీ మండల బాధ్యుడు బి.వి శ్రీనివాసరావు సుమారు 50 మంది బాధితులు పాల్గొన్నారు.

అదానీని అరెస్టు చేయాలని నిరసన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : సౌర విద్యుత్ కొనుగోలులో తీవ్ర అవినీతికి పాల్పడిన గౌతమ్ అదానిని వెంటనే అరెస్టు చేయాలని మండల సిపిఎం ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు ప్రధాన సెంటర్లో ,అంగలూరు గూడెం వద్ద శనివారం నిరసన ధర్నాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సిపిఎం బాధ్యులు బివి శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో ఒకసారి ఇదే విధంగా కుంభకోణం బయట పడినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పుడు అమెరికాలో కేసు నమోదైనా ,స్పష్టంగా కాంటాక్ట్ పేరు, సంబంధిత వ్యకుల వివరాలు అన్నివున్నా, మన రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని రద్దు విషయం గానీ, పవన విద్యుత్ కాంట్రాక్ట్ ఒప్పందాలు, ఇతర ఒప్పందాలు రద్దు చేయక పోవడం సిగ్గు చేటు అన్నారు. సిపిఎం సానుభూతి పరులు మేకల ఏసురత్నం ,బిలుముల కష్ణ,కొడాలి సతీష్,కొడాలి నాని, మామిడి హితేష్,మామిడి రాంబాబు, తంగిరాల జస్వం త్,దారం నిరంజనరావు, నత్తా రాంబాబు,దాసి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పెడన పోలీస్‌స్టేషన్ తనిఖీ

ప్రజాశక్తి-పెడన : వార్షిక తనిఖీలలో భాగంగా ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్ పెడన పోలీస్ స్టేషన్ను శనివారం సందర్శించారు. ముందుగా ఆయన పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రికార్డులను తనిఖీలు చేసి తదనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి గంగాధరరావు, సిఐ, ఎస్ఐ తదితరులు పాల్గొన్నారు.

బహుమతి అందిస్తున్న దృశ్యం

వ్యాసరచన పోటీల్లో ప్రథమ స్థానం

ప్రజాశక్తి-అవనిగడ్డ : సత్య సాయి 99వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో భాగంగా అవనిగడ్డలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని బండి నాగ సౌమ్య ప్రథమ స్థానం సాధించింది. ఈ మేరకు శనివారం అవనిగడ్డలోని త్యాగరాజ స్వామి గాన మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి ప్రతినిధి జూనియర్ కళాశాల విశ్రాంతి ప్రిన్సిపాల్ సనక నాగమణి ఈశ్వరరావు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రేఖ రాణి, అధ్యాపకులు నాగ మునేశ్వర రావును అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఏ శ్రీనివాసరావు, తెలుగు అధ్యాపకులు సుబ్బారావు, డి కృష్ణారావు పాల్గొన్నారు.

సమానత్వం కోసమే సహపంక్తి భోజనాలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : సమాజంలోని వ్యక్తు లందరూ సమానులే అని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ మహమ్మద్ ఆసిఫ్ హుస్సేన్ పేర్కొన్నారు. స్థానిక పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయలో సహపంక్తి భోజనాలు(కమ్యూనిటీ లంచ్) శనివారం నిర్వహించారు. దీంతో పాఠశాలలను విద్యార్థులందరూ వివిధ రకాల భోజన పదార్థాలను ఇంటి వద్ద వండుకుని తీసుకొని వచ్చి వారి తరగతి విద్యార్థులకు వడ్డించారు. దీంతో ఆనందోత్సాహాల మధ్య సహపంక్తి భోజనాలు ఘనంగా నిర్వహించారు.నో బ్యాగ్ డే ను పురస్కరించుకుని విద్యాలయంలో విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు, ముకాభినయం పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో విద్యాలయ హెచ్ఎం జె గ్లోరీ స్వరూప రాణి, పిజిటిలు జె సత్యనారాయణ, రెమ్యా, రజియా, సుల్తానా, వ్యాయామ ఉపాధ్యాయుడు బి బి. వి ప్రసాద్, టీజీటీలు పిఆర్టీలు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న సిఐ మురళీకృష్ణ

చైన్‌స్నాచింగ్ దొంగలు అరెస్ట్

- 59 గ్రాముల బంగారం స్వాధీనం

ప్రజాశక్తి-ఉయ్యూరు : మహిళల మెడల్లో బంగారు గొలుసులు తెంపుకెళ్లిన కేసులో ఇద్దరిని అరెస్టు చేసి వారి వద్దనుండి రూ. 3.54 లక్షల విలువైన 59 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు కంకిపాడు సిఐ జె.మురళీకృష్ణ తెలిపారు. ఉయ్యూరు రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రెండు కేసులకు సంబధించి ఇద్దరు వ్యక్తులను మీడియా ముందు ప్రవేశ పెట్టి వివరాలు తెలియచేశారు. గాంధీనగర్‌కు చెందిన గుల్లంకి కిరణ్బాబు, ఉయ్యూరు మండలం ముదునూరు దూసరపాలెంకు చెందిన చప్పిడి రామకష్ణ ప్రొక్లెయిన్ డ్రైవర్గా పనిచేస్తూ స్నేహితులుగా ఉన్నారు. దురలవాట్లకు లోనైన ఇద్దరు అక్రమ మార్గంలో డబ్బు సంపాదించి అప్పులు తీర్చుకోవాలన్న ఉద్దేశంతో వద్దమహిళలు, ఒంటరిగా ఉన్న మహిళల మెడ లలో బంగారు గొలుసులు లాక్కుపోవడానికి అలవాటు పడ్డారు. ఈక్రమంలో ఇద్దరు కలిసి గత ఫిబ్రవరి నెలలో పామర్రు మండలం జమీగొల్వేపల్లిలో కిరాణాషాపులో ఉన్న మహిళ మెడలో గొలుసు తెంపుకు పోయారు. తరువాత ఈనెల 20న ఉయ్యూరు మండలం జబర్లపూడిలో రోడ్డుపై వెళుతున్న వద్దురాలు కొడాలి భవాని మెడలో నానుతాడు తెంపుకుని మోటార్ సైకిల్లై పరారయ్యారు. ఆమె ఫిర్యాదుమేర ఉయ్యూ రు రూరల్ ఎస్సై కె. సురేశ్ బాబు, కంకిపాడు ఎస్సై సందీప్, సిబ్బందితో ఐదు ప్రత్యేక బందాలుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానం, నేరస్థలం అధ్యయనం తో దర్యాప్తుచేస్తున్న క్రమంలో ముదునూరు శివారు వెంట్రప్రగడ రోడ్డులో పెద్ద చెరువు వద్ద బస్ స్టాప్లో ఇద్దరిని శనివారం అరెస్ట్చేసి విచారించగా రెండు దొంగత నాలు చేసినట్టు ఒప్పుకున్నారని తెలిపారు. బజర్లపూడి కేసు 48 గంటల్లో ఛేదించి దొగలను పట్టుకుని జమీగొల్వేపల్లి కేసులో కూడా రికవరీ చేయడం పట్ల జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు, గన్నవరం డీఎస్పీ శ్రీనివాసరావు ఎస్సైలు, సిబ్బందిని అభినందించి రివా ర్డులు ప్రకటించినట్టు తెలిపారు.

బైక్‌ల చోరీ కేసులో నిందితులు అరెస్టు

ప్రజాశక్తి-గన్నవరం : బైక్ దొంగతనాలకు పాల్పడిన ముగ్గురిని అరెస్టు చేసి, వారి నుండి మూడు మోటార్ సైకిళ్ళు రికవరి చేసినట్లు ఆత్కూరు ఎస్సై చావా సురేష్ తెలిపారు. విజయవాడ రామలింగేశ్వర నగర్ కు చెందిన అక్బర్ భాషా, అబ్దుల్ అక్బర్, ముర్ల దేవరాజు అను ముగ్గురు యువకులు చిన్నతనం నుండి వ్యసనాలకు బానిసై నేరాల బాట పట్టారన్నారు. ఇప్పటికే పలు దొంగతనాలు చేయడమే కాక గంజాయి రవాణా చేస్తూ పోలీసులకు పట్టుబడటంతో ఇప్పటికే పటమట, పెనమలూరు కంకిపాడు పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదయ్యాయి. జైలుకు కూడా వెళ్లారు. ఈ నెల 20 న అర్ధరాత్రి పెదవుటపల్లి గ్రామంలో మూడు చోట్ల మూడు మోటార్ సైకిళ్ళు దొంగతనం అయినట్లు ఫిర్యాదులపై కేసులు నమోదు చేసిన ఆత్కూరు పోలీసులు విచారణ చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నిందితులను గుర్తించి, శనివారం పొట్టిపాడు టోల్ ప్లాజా వద్ద ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని వారి నుండి దొంగతనానికి గురైన మూడు మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముగ్గురిని అరెస్ట్ చేసి మెజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టగా రిమాండ్ విధించినట్లు తెలిపారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల కేంద్రమైన స్వచ్ఛ సుందర చల్లపల్లిలో శ్రీమంతు రాజా యార్లగడ్డ శివరాం ప్రసాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన 61,62, 63 పోలింగ్ కేంద్రాలను శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పరిశీలించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఫోటో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమంలో భాగంగా శని, ఆదివారాలలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలలో ఓటర్ల జాబితాలో కొత్త ఓటర్ల నమోదు, చేర్పులు, మార్పులపై బూతు స్థాయి అధికారులను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విచారించారు. అనంతరం చల్లపల్లిలోని మరుగుదొడ్డను తనిఖీ చేశారు. డిప్యూటీ తాసిల్దార్ శ్రీలత, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ ఘంటసాల కష్ణమోహన్, గ్రామ రెవెన్యూ అధికారులు మత్తి గోపాలకృష్ణ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఘంటసాల మండలంలో ఓటర్ శిబిరాన్ని పరిశీలించిన జేసీ

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం లంకపల్లి గ్రామంలోని 44వ పోలింగ్ కేంద్రంలో ప్రత్యేక ఓటర్ శిబిరాన్ని జెసి గీతాంజలి శర్మ శనివారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని తెలిపారు. కొత్త ఓట్లు నమోదు, మతి చెందిన వారి ఓట్ల తొలగింపు, ఇతర ఓటర్ల జాబితాను పరిశీలించారు. మండలంలో ధాన్యం సేకరణ పై తాసిల్దార్ బి.విజయప్రసాద్ ను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, బిఎల్వోలు పాల్గొన్నారు.

వృత్తికి దూరంగా స్వర్ణకారులు

పనిలేక వృత్తిని వదులుకుంటున్న వైనం

పనుల్లేక ఖాళీగా ఉన్న స్వర్ణకారులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేటలో సుమారు 250 కుటుంబాల వారు స్వర్ణకార వృత్తిని నమ్ముకుని జీవిస్తున్నారు. వీరు బంగారపు హారాలు, నక్లీస్‌లు, గాజులు, చైన్లు, ఉంగరాలు తదితర ఎటువంటి బంగారపు వస్తువులైన తయారీలో ఆరితేరిన, మంచి నైపుణ్యం గల వృత్తిదారులు. కానీ ప్రస్తుతం వీరి బతుకులు దుర్భరంగా మారాయి. కోవిడ్ కాలం నుండి స్వర్ణకారులకు పని లేకుండా పోయింది. దీనికి గల ముఖ్య కారణం జగ్గయ్యపేట పట్టణంలో సుమారు 100 షాపులు ఉన్నాయి. వీరు బంగారపు వస్తువులను స్థానికంగా ఉన్న స్వర్ణకారులతో తయారు చేయించకుండా వేరే ప్రాంతాలైన విజయవాడ, కోయంబత్తూరు, నెల్లూరు, చెన్నై, ముంబై వంటి ఇతర ప్రాంతాల్లో ఎమ్ఎస్ఎంఐ (మినీ స్కేల్ మిషన్ ఇండస్ట్రీ)లలో వస్తువులను తయారీ చేయించుకుని వాటిని జగ్గయ్యపేటకు తీసుకువచ్చి ఆ వస్తువులను అమ్ముకుంటున్నారు. అదేమని షాపుల వారిని అడిగితే తమకు బంగారు వస్తువుల తయారీలో వస్తువు తరుగు తక్కువగా వస్తుందని, ఖర్చు తక్కువతో వస్తువు తయారీ వస్తుందని దీనితో షాపుల వారు ఇతర ప్రాంతాల్లో వస్తువులను తయారు చేయించుకోవడంతో స్థానికంగా ఉన్న స్వర్ణకారులకు పని లేకుండా పోయింది. స్వర్ణకారులకే కాకుండా బంగారపు వస్తువులను కరిగించే బట్టీ, మెరుగు, మిషన్ కటింగ్, ఎనామిల్ వంటి వారికి సైతం పనులు లేకుండా పోయాయి.

జగ్గయ్యపేట ప్రాంతం అంటే ముందుగా ఠక్కున గుర్తొచ్చేది బంగారానికి ప్రసిద్ధి. అటువంటి బంగారపు వస్తువుల తయారీలో ఆరితేరిన, నైపుణ్యం గల స్వర్ణకారులున్నారు. ప్రస్తుతం స్వర్ణకారులకు పనులు లేకపోవడంతో వీరు షాపులకు అద్దెలు కట్టలేక, ఇల్లు గడవక, తమ పిల్లలకు చదువులు చదివించలేక కొంతమంది స్వర్ణకారులు తమ పిల్లల చదువులు మాన్పించే పరిస్థితితో సతమతమవుతున్నారు. బంగారపు కొట్ల సెంటర్ శివాలయం వీధిలో బంగారం పనిచేసే మిషనరీల శబ్దాలు, సుత్తి దెబ్బలు లేకపోవడంతో అవి మూగబోయాయి. ఇటీవల కాలంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. దీనిద్వారా తమను బ్యాంకు రుణాలను ఇచ్చి తమను ఆదుకోవాలని స్వర్ణకారులు కోరుతున్నారు.

స్వర్ణకారుల సమస్యలపై కొన్నాళ్ళగా తమను ఆదుకోవాలని ప్రభుత్వ అధికారులకు, నాయకులకు విన్నవించుకున్నారు. గత ప్రభుత్వంలో స్వర్ణకారులు జిల్లా కలెక్టర్‌కు సైతం వినతి పత్రం ఇచ్చారు. ఇటీవల కాలంలో కూటమి ప్రభుత్వంలో తమను ఆదుకోవాలని మంగళగిరి ప్రజాదర్బార్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సైతం వినతిపత్రం ఇచ్చారు.

స్వర్ణకారులకు ప్రభుత్వం రుణాలు ఇచ్చి ఆదుకోవాలి

కర్రీ శేషగిరిరావు (చిన్న) : స్వర్ణకారుల సంఘం ప్రెసిడెంట్

'ప్రస్తుతం స్వర్ణకార వృత్తి కనుమరుగయ్యే పరిస్థితి ఉంది. ప్రభుత్వం స్వర్ణకారులకు బ్యాంకు రుణాలిచ్చి ఆదుకోవాలి. స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు చేయటం సంతోషకరమే కానీ ఈ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి స్వర్ణకారులకు చేయూతనివ్వాలి. 38 సంవత్సరాలుగా పనిచేస్తున్నాను. తక్షణమే ఎంఎస్ ఎంఐని తీసివేయాలి. అప్పుడే స్వర్ణకార వృత్తి మిగులుతుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి స్వర్ణకారులకు తగిన న్యాయం చేయాలి'

పైన తయారై ఇక్కడకు వచ్చినటువంటి వస్తువులకు మరమత్తులు చేస్తున్నా

దెందుకూరి సురేష్ కుమార్ : బంగారపు ఫాన్సీ వర్కర్

'మాకు పూర్తిగా పని లేకపోవడంతో పైన తయారై ఇక్కడకు వచ్చిన వస్తువులకు మరమ్మత్తులు చేస్తూ జీవిస్తున్నా. మాకు పూర్తిగా తగ్గిపోయింది. హారాలు, నెక్లెస్‌లు, జోకాలు వంటి అనేక రకాల బంగారపు వస్తువులు తయారు చేస్తాం. మాతో బంగారు వస్తువులు తయారు చేయించే వారు లేక ఈ పరిస్థితి వచ్చింది.

బంగారు వస్తువుల తయారీ పనులు లేక వేరే వృత్తిలోకి వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నాము

ఆలూరి శశికాంత్ బంగారం కటింగ్ వర్కర్

'15 సంవత్సరాలుగా ఈ బంగారం పని చేస్తున్న. కానీ ప్రస్తుత పరిస్థితి ఎప్పుడూ ఎదుర్కోలేదు. గతంలో నెలకు రూ.20 నుండి 25 వేలు సంపాదించే వారం. ప్రస్తుతం నెలకు రూన.5 వేలు కూడా వచ్చే పరిస్థితి లేదు. దీంతో కుటుంబం గడిసే పరిస్థితి లేదు. జగ్గయ్యపేట నుండి విజయవాడ వెళ్లే లైన్ మ్యాన్‌లు ఇక్కడ ఉన్న బంగారం పనిని మొత్తం తీసుకువెళ్లి వారి స్వలాభం కోసం దూర ప్రాంతాలకు పనులు అప్పగించి మా కడుపులు కొడుతున్నారు.

విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకోవాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పేదరికాన్ని జయించటంతో పాటు విద్యార్థులు దాతల సాయంతో ఉన్నతి సాధించాలని, తద్వారా చదువుకున్న పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఎస్ఆర్ఎస్‌వి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ కార్యదర్శి మాజేటి సతీష్, ఎస్‌కెపివి హిందూ హైస్కూల్స్ కమిటీ జనరల్ బాడీ సభ్యులు వంకదారు వాసుదేవరావు చెప్పారు. ఇటీవల బుడమేరు వరదల కారణంగా నష్టపోయిన హిందూ హై స్కూల్ విద్యార్థులకు రెండు వేల నోట్ బుక్స్‌ను శనివారం పంపిణీ చేశారు. పాఠశాల కార్యదర్శి కెఎల్‌వి.మోహనరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తొలుత నోట్‌బుక్స్ పంపిణీ చేసి వందమంది విద్యార్థులకు రానున్న పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు నియమబద్ధ ప్రణాళికను అందజేశారు. గత ఏడాది పది పరీక్షల్లో స్కూలు ప్రథమ స్థాయిలో నిలిచిన లావణ్యకు ఇంటర్మీడియట్ ఫీజు నిమిత్తం పదివేల రూపాయలను కెఎల్‌వి మోహనరావు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంచర్ల శ్రీనివాసరావు, ఉపాధ్యా యుల ప్రతినిధి బి.బ్రహ్మేశ్వరరావు, సీనియర్ ఉపాధ్యాయులు జే.ఆనందకుమార్, కె.శ్రీనివాస్, డాక్టర్ ఎస్.వెంకటేశ్వరరావు, చెక్క జితేంద్ర వెంకటరమణ కుమార్, ఎస్. శ్రీనివాసరావుపాల్గొన్నారు.

ఎన్‌సిఇఆర్‌టి సదస్సుకు సీతారత్నం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రపంచ ప్రఖ్యాత భారతీయ గణితశాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకుని ఎన్.సి.ఇ.ఆర్.టి (నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్) నిర్వహించనున్న జాతీయ గణిత శాస్త్ర సదస్సుకు కె.బి.ఎన్ కళాశాల గణిత విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ జి.సీతారత్నం రాసిన పరిశోధన పత్రం ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి తెలిపారు. 'మాధ్యమిక పాఠశాలల గణిత శిక్షణలో బోధన సాధనంగా సమాచార కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఐసిటి) వాడకంపై ఉపాధ్యాయుల దృక్పథాలు - లింగ భేదాలపై అధ్యయనం' అంశంపై అమలాపురానికి చెందిన గణిత విద్యావేత్త డాక్టర్ టి.ఎస్.వి.ఎస్ సూర్యనారాయణ మూర్తితో కలిసి ఈ పరిశోధన పత్రాన్ని సీతారత్నం తయారు చేసినట్లు పేర్కొన్నారు. జనవరిలో దిల్లీలో జరుగనున్న సదస్సులో ఈ పరిశోధన పత్రాన్ని సమర్పిస్తారని పేర్కొన్నారు.

కమ్యూనికేషన్ స్కిల్స్‌తో అద్భుత ప్రగతి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : సమాచార ప్రసార నైపుణ్యాల్లో సాధికారతను పెంచుకుని, వృత్తి నిర్వహణలో వాటిని అమలుచేస్తూ ఎంచుకున్న రంగంలో అద్భుతమైన ప్రగతి సాధించొచ్చని ప్రముఖ కమ్యూనికేషన్ స్కిల్స్ ట్రైనర్, అటిట్యూడ్- పాజిటివ్ బిహేవియరల్ మేనేజ్‌మెంట్ ట్రైనింగ్ సొల్యూషన్స్ వ్యవస్థాపక-డైరెక్టర్ ప్రొఫెసర్ డి.వి.రమణ మూర్తి అన్నారు. కొత్తపేట, కె.బి.ఎన్.పి.జి కళాశాలలో శనివారం ఎం.బి.ఎ విద్యార్థులకు 'కమ్యూనికేషన్ స్కిల్స్ అండ్ పాజిటివ్ యాటిట్యూడ్' అంశంపై మాట్లాడారు. ముఖ్యఅతిథిగా రమణమూర్తి మాట్లాడుతూ పాజిటివ్ యాటిట్యూడ్ కలిగి ఉండటం అన్నిటికన్నా ముఖ్యమన్నారు. అనంతరం ఇంటరాక్టివ్ సెషన్‌లో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు వాస్తవ జీవిత ఉదాహరణలతో ప్రొఫెసర్ మూర్తి చెప్పిన సమాధానాలిచ్చారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, పీజీ విభాగం డైరెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేష్ అతిథిని సత్కరించారు. ఎం.బి.ఎ విభాగాధిపతి ఎ. రవికిరణ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

బొమ్మసాని జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - భవానీపురం : సీనియర్ నాయకులు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బా రావు జన్మదిన వేడు కలు శనివారం జనసేన నాయకులు లింగం శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సితార సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో బొమ్మసాని సుబ్బారావు కేక్ కట్ చేసి మహిళలకు చీరలు, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మసాని సుబ్బారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీల కతీతంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల వరదలు వచ్చిన నేపథ్యంలో పశ్చిమ ఎమ్మెల్యే సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో లింగం శివప్రసాద్ సారధ్యంలో పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశామన్నారు. జనసేన నాయకులు మర్రి శివ, జోషి కిరణ్, తంగా రవి కుమార్, ఎస్. దుర్గారావు, టి. సతీష్, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న బొమ్మసాని సుబ్బారావు, లింగం శివప్రసాద్

శ్రవణానందంగా గాత్ర, వాయిద్య సంగీతం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : శ్రీ సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి నెలవారీ కార్యక్రమాల్లో భాగంగా శనివారం సాయంత్రం దుర్గాపురం భాగవతుల హైట్స్ ప్రాంగణంలో వయోలిన్ ద్వయ, వేణుగాన ద్వయ, గాత్ర సంగీత కచేరీలు వారి వారి కృషిని చాటుకుంటూ సాగాయి. తుమ్మలూరు సంపత్‌కుమార్, సంకీర్త్ కుమార్ వయోలిన్ ద్వయ వాద్య కచేరి శ్రవణానందం చేసింది. రెండో కచేరి సౌళాపురపు వనమాలి, మాధవల వేణుగాన ద్వయ కచేరి హృద్యంగా సాగింది. మూడో కచేరి చివుకుల నాగసాయి త్రిష్య గాత్ర సంగీత కచేరి సంగీత మాధుర్యాన్ని పంచింది. పలు వాగ్గేయకారుల కీర్తనలతో, కృతులతో, సంకీర్తనలతో వారి వారి సాధనా పటిమను చాటుకుంటూ చక్కటి మనోధర్మంతో ప్రతిభాన్వితంగా వాయించి, పాడి వినిపించారు. మూడు కచేరీలకు మృదంగంతో అజిత్ శ్రీధర్, వేణు గాన, సంగీత కచేరీలకు వయోలిన్‌తో తుమ్మలూరు సంపత్ కుమార్‌లు ధీటుగా నిండుగా సహకరించారు. సమితి ప్రధాన కార్యదర్శి సివి.రావు పర్యవేక్షించగా శాస్త్రీయ సంగీత పరిరక్షణ ధ్యేయంగా సంగీత సేవా తత్పరుడు, ప్రసిద్ధ గాత్ర సంగీత విద్వాంసులు మోదుమూడి సుధాకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి యువ కళాకారులను అభినందిస్తూ ఉజ్వల భవిష్యత్తు కలిగిన వారిని ప్రోత్సహించటం ఎంతో అవసరమన్నారు.

స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు శిక్షణ

విజయవాడ : బావాజీ పేటలోని నవజీవన్ బాల భవన్‌లో డాన్ బోస్కో యంగ్ అండ్ రిస్క్ ఫోరమ్ హైదరాబాద్ ప్రావిన్స్, నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు హోమ్ లింక్ డిజి (హోమ్‌లింక్ డిజి) అనే కొత్త సాఫ్ట్‌వేర్ యాప్ గురించి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా బాలల సంక్షేమ, సంస్కరణల శాఖ జిల్లా నోడల్ ఆఫీసర్ కుమారి టి.జ్యోతి మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణకు డాన్‌బోస్కో యంగ్ అండ్ రిస్క్ ఫోరమ్ హైదరాబాద్ ప్రావిన్స్ రూపొందించిన హోమ్ లింక్ డిజి అనే కొత్త సాఫ్ట్‌వేర్ యాప్ సమర్థవంతంగా పనిచేస్తుందని అన్నారు. వీధిబాలలు అదృశ్యమైన బాలలు, బాలకు అందించే సేవలు, బాలల సంరక్షణా కేంద్రాలు నిర్వహించే కార్యక్రమాలు అన్ని ఒకే యాప్ ద్వారా సమాచారాన్ని భద్రపరుస్తుందన్నారు. అనంతరం డాన్ బోస్కో యంగ్ అండ్ రిస్క్ (వైఎఆర్) ఫోరమ్ రూపొందించిన 'నేను ఉన్న చోట కుటుంబం ఉంది' (ఫ్యామిలీ ఈజ్ వేర్ ఐ బిలాంగ్) పోస్టర్స్‌ని ఆవిష్కరించారు. అనంతరం నవజీవన్ బాల భవన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ నీలం రత్నకుమార్, యాప్ హబ్ కోఆర్డినేటర్ ఎం.స్వర్ణగౌరీ, నవజీవన్ బాల భవన్ హెచ్‌ఆర్ ఆఫీసర్ ఎస్.జోసెఫ్ డోనాల్డ్, నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సిబ్బంది (మేయర్స్ హోమ్, ఎస్‌కెసివి చిల్డ్రన్స్ ట్రస్ట్, వాసవ్య మహిళా మండలి, కేర్ అండ్ షేర్, రైడ్స్, చెస్ ప్లస్, టీన్స్ ప్లస్, కపా ఫౌండేషన్, భూమికా ఫౌండేషన్, రెయిన్ బో బాయ్స్ హోమ్, హెల్త్ కేర్ సర్వీస్, బెరాకా చిల్డ్రన్ హోమ్, చైల్డ్ ఫండ్ తదితర సంస్థలు) నవజీవన్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నోడల్ ఆఫీసర్ కుమారి టి.జ్యోతి

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - విజయవాడ : కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో పద్మావతి ఘాట్ సమీపంలో కృష్ణా నదిలో సుమారు 40 -45 సంవత్సరాల వయసు కలిగిన పురుషుని మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. మృతుని ఎత్తు 5 అడుగుల 10 అంగుళాల ఎత్తు ఉండొచ్చు అని తెలిపారు. ఎవరికైనా అనుమానాలుంటే కృష్ణలంక పోలీస్ స్టేషన్ రైటర్ 9849808555కు, పిసి పవన్.బి. 7095405047 నెంబర్లను సంప్రదించొచ్చని పోలీసులు తెలిపారు.

న్యాయవాదుల వనసమారాధన

ప్రజాశక్తి - నందిగామ : కార్తీక మాసం సందర్భంగా నందిగామలో న్యాయవాదులు శనివారం ఉల్లాసంగా ఉత్సాహంగా నృత్యాలు చేసి తోటి న్యాయవాదులు, కోర్టు సిబ్బందిని ఉత్సాహ పరిచారు. శనివారం నందిగామలో పల్లగిరి పెద్ద బ్రిడ్జి వద్ద మామిడి తోటల్లో న్యాయవాదులు కార్తీక వనసమరాధన కార్యక్రమం ఉల్లాసంగా ఉత్సాహంగా నిర్వహించారు. పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులు ఆటపాటలతో ఆనందంగా సంతోషంతో గడిపారు. నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పండ్ల బాబు విద్యాసాగర్, కార్యదర్శి అద్దంకి మణి బాబు, సీనియర్ న్యాయవాదులు బొందలపాటి రామకృష్ణ, దర్శి అర్జున్, మన్నెం నారాయణరావు, గింజుపల్లి రమేష్, గుర్రాల వెంకటరత్నం, రంగారావు, హనుమంతురావు, విజయ, మట్టా ప్రసాద్, ప్రభాకర్, సుబ్రహ్మణ్యం, ఫణికుమార్ దితరులు ఆడి పాడారు. మహిళా న్యాయవాదులు ప్రవీణ, దుర్గ, ఆశా పాటలు పాడారు.

26న ర్యాలీ, సభను జయప్రదం చేయండి

గన్నవరంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

గుడివాడలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గన్నవరం : కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఈనెల 26న జరిగే ర్యాలీ, సభలను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరీశెట్టి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం గన్నవరం ప్రజాసంఘాల ఆఫీసులో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుండి దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడమే పనిగా పెట్టుకుందని ధ్వజమెత్తారు. బిజెపి దేశం లో ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడానికి, సంస్థలను నిర్వీర్యం చేయడానికి పూనుకుంటుందని చెప్పారు. ఈ సమావేశంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టీవీ లక్ష్మణ స్వామి, రైతు సంఘం నాయకులు సూరగాని సాంబశివరావు, అవుటపల్లి సాంబయ్య, సిఐటియు నాయకులు కళ్ళం వెంకటేశ్వ రరావు, బేతా శ్రీనివాసరావు, కడవకొల్లు రామరాజు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలక్టరేట్ (కష్ణా) : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా,కార్మిక,రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ దేశవ్యాప్తంగా నవంబరు 26న జరిగే ర్యాలీ సభలను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల ,సంయుక్త కిసాన్ మొర్చా నాయకులు పిలుపు నిచ్చారు.శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ జయరావు మాట్లాడుతూ ఎన్‌డిఏలో భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం, జనసేన ప్రభుత్వాలు రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నాయన్నారు. ప్రభుత్వరంగ పరిశ్రమలన్నీ ప్రైవేటుకు అమ్ముతాం లేదా మూసేస్తాం అనే విధానాన్ని బిజెపి అమలు చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు . సిఐటియు టౌన్ కమిటీ ఉపాధ్యక్షులు టి చంద్రపాల్, కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నాయకులు ఎన్ దేవేంద్ర రావు, ఏఐ టి యు సి నాయకులు లింగం ఫీలిప్, ఐ ఎన్ టి యు సి నాయకులు సయ్యద్ మతిన్, బిల్డింగ్ వర్కర్స్ జిల్లా కార్యదర్శి కెవి గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - గుడివాడ : అఖిలభారత సంయుక్తా అఖిలభారత ట్రేడ్ యూనియన్స్ వత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల మీద ఈనెల 26 వ తేదీన జరిగే మహా ప్రదర్శనను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు కోరారు. శనివారం స్థానిక సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 26న ఉదయం 10 గంటలకు మచిలీపట్నం బస్టాండ్ నుంచి కోనేరు సెంటర్ వరకు ర్యాలీ జరుగుతుందన్నారు. అనంతరం కోనేరు సెంటర్లో ధర్నా కార్యక్రమం నిర్వహించి జిల్లా కలెక్టర్‌కు అర్జీ ఇవ్వడం జరుగుతుందన్నారు. కాబట్టి కష్ణా జిల్లాలో ఉన్నటువంటి రైతాంగం, కౌలు రైతుల సంఘం, సిఐటియు ట్రేడ్ యూనియన్లు, వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సంఘం, వత్తి సంఘాలు అలాగే ఇతర రాజకీయ పార్టీల ట్రేడ్ యూనియన్లు సంఘాలు కూడా ఈ ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి, ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) జిల్లా కన్వీనర్ కొమ్ముల సురేష్, రైతు సంఘం సీనియర్ నాయకులు నీలం మురళీకష్ణారెడ్డి, ఐద్వా పట్టణ కార్యదర్శి పి రజిని, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి రేపాని కొండ పాల్గొన్నారు.

బందరులో కరపత్రాలతో నాయకులు

కెయు చెస్ జట్టు ఎంపిక

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : కృష్ణా విశ్వ విద్యాలయం చదరంగం జట్టు ఎంపిక కోసం నిర్వహించిన పోటీల్లో పలు కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో రెండు రోజుల పాటు జరిగిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని జట్టులోకి ఎంపిక చేశారు. విజయవాడ లయోలా కళాశాలకు చెందిన సాయి వెంకట్ కుమార్, లీలా భారత్, కెబిఎన్ కళాశాలకు చెందిన జ్యోతి కిరణ్, రఘు వంశీ, సిద్ధార్థ లా కళాశాలకు చెందిన నేతాజీ, రుత్విన్ రాజ్ లు ఎంపిక అయ్యారు. ఎంపిక కమిటీ సభ్యులుగా గుడివాడ ఏ ఎన్ ఆర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ వి.గోపి, లా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ సాంబశివరావు లు వ్యవహరించారు.

అంతర్ కళాశాల విజేత లయోలా

రెండు రోజులుగా నిర్వహిస్తున్న కష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల చదరంగం పోటీలలో విజయవాడ లయోలా కళాశాల ప్రథమ స్థానం సాధించగా, కెబిఎన్ కళాశాల ద్వితీయ స్థానం, సిద్ధార్థ లా కళాశాల తతీయ స్థానం లో నిలిచాయి. విజేతలకు కష్ణా విశ్వవిద్యాలయం రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి లు అభినందించారు. టోర్నమెంట్ కార్యదర్శిగా పరుచూరి గోపి వ్యవహరించారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-నాగాయలంక : ఈ నెల 24న నాగాయలంకలో మారుతీ విద్యానికేతన్ డిజిటల్ ఏసీ స్కూల్ ఆవరణలోఉదయం 9 గంటలకు ఉచిత కంటి వైద్య శిబిరం శంకర కంటి ఆసుపత్రి పెద్ద కాకాని వారి చే నిర్వహిస్తున్నట్లు సుదర్శి మానవతా సేవా సంస్థ సభ్యులు తెలిపారు. కంటి లోపల శుక్లాఆలు ఉన్నవారికి ఆపరేషన్‌లు ఉచితంగా చేస్తారని, నాగాయలంక మండల ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ట్రస్టీ సభ్యులు కోరారు.

మచిలీపట్నం విఆర్‌ఒ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశకి-మచిలీపట్నంరూరల్ : ఏపీ వీఆర్వో సర్వీస్ అసోసియేషన్, ఏపీ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మచిలీపట్నం లోని స్థానిక రెవిన్యూ అసోసియేషన్ భవన్లో మచిలీపట్నం మండల విఆర్‌ఓల సంఘం అధ్యక్ష, కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మచిలీపట్నం నార్త్, సౌత్ మండలం అధ్యక్ష ,కార్యదర్శి ట్రెజరర్లను వీఆర్వో సర్వీసెస్ రాష్ట్ర అధ్యక్షులు కోన ఆంజనేయకుమార్, ఏపీ ఆర్ ఎస్ ఏ అసోసియేట్ ప్రెసిడెంట్ పేపేటి సత్యనారాయణ, ఏపీ సిపిఎస్ నాయకులు తుమ్మూరు శేఖర్ మరియు గొరిపర్తి శ్యాం కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలో మచిలీపట్నం నార్త్ మండల అధ్యక్షులుగా మోటుపల్లి రాజమోహనరావు, కార్యదర్శి చలమలశెట్టి హేమంత్, ట్రెజరర్ గా బాపట్ల అనిల్ జాషువా అలాగే మచిలీపట్నం సౌత్ మండలం అధ్యక్షులుగా కొట్టి శ్రీ వెంకట నాగబాబు, కార్యదర్శి ఏకుల సతీష్ బాబు, ట్రెజరర్ గా సీలం దుర్గా సురేంద్ర ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కమిటీకి పలువురు రెవిన్యూ అధికారులు అభినందనలు తెలిపారు.

యనమలకుదురులో 'పల్లెప్రగతి' పాదయాత్ర

ప్రజాశక్తి-కంకిపాడు : తాడిగడప మున్సిపాలిటీలోని యనమలకుదురు గ్రామంలో పల్లె ప్రగతి పాదయాత్రను పెనమలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ శనివారం నిర్వహించారు. నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. సమస్యను పరిష్కరించ`డానికి కృషి చేస్తానని, పెన్షన్ సమస్యలు గానీ,రేషన్ కార్డుల సమస్యలు కానీ, గ్రామాల్లో డ్రైనేజ్ సమస్య గాని రోడ్ల సమస్య గాని ఏదైనా సరే అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామమి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు నియోజకవర్గ సమన్వయకర్త ముప్పారాజా, తాడిగడప మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అనుమోలు ప్రభాకర్ పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఎంఎల్‌ఎ బోడే ప్రసాద్

సిపిఆర్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-కోడూరు : ఫాస్ట్ ఫుడ్స్ వాడకం తగ్గించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డాక్టర్ వంగర శేషగిరి అన్నారు. భారతి ధన్వంతరి జయంతి వారోత్సవాలు సందర్భంగా కోడూరు లోని రవితేజ స్కూల్ విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల జీవన శైలి ఆధారంగా ప్రస్తుతం అంతుపట్టని వ్యాధులు వస్తున్నాయన్నారు. మనం ఆరోగ్యవంతులుగా సమాజాన్ని తీర్చిదిద్దాలంటే బయట ఫుడ్డు ముఖ్యంగా ఫాస్ట్ ఫుడ్ వాడకం తగ్గించాలన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం గుండెపోటు వచ్చి మరణించడం సర్వసాధారణమైందీ, వీటి శాతాన్ని తగ్గించుకుని విద్యార్థులకు యువకులకు సిపిఆర్ ద్వారా ఆగిపోయిన గుండెను ఊపిరితిత్తులను అనుసంధానం చేసి బతికించే ప్రక్రియ తెలిస్తే గుండె ప్రమాదం బారిన పడ్డవారిని కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య భారతి అవనిగడ్డ నిర్వాహకులు గుడిసేవ విష్ణు ప్రసాద్, రవితేజ స్కూల్ డైరెక్టర్ వల్లభనేని వరప్రసాద్, శ్రీ కోట రాఘవయ్య విద్యాసంస్థల కరస్పాండెంట్ కోట వెంకటేశ్వరరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బడే కరుణ, రవితేజ స్కూల్ ప్రిన్సిపల్ కొరివి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

డిఎస్‌సి పరీక్షలకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : డిఎస్‌సి రిక్రూట్‌మెంట్ పరీక్షలకు హాజరయ్యే బిసి., యస్‌సి, యస్.టిలకు చెందిన అభ్యర్థులకు కృష్ణా జిల్లాలోని ఎపి స్టడి సర్కిల్ ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారిత అధికారి జి.రమేష్ తెలిపారు. వంద మంది అభ్యర్థులకు 2 నెలల పాటు ఉచిత శిక్షణతో పాటు స్టైఫండ్, స్టడీ మెటిరియల్ కూడా ఇస్తామన్నారు. ఈ ఉచిత శిక్షణకు టెట్ పరీక్ష క్వాలిఫై అయిన అభ్యర్థులు మాత్రమే అర్హులని, అభ్యర్థుల ఎంపిక విధానం వారి డిఎడ్ ,టిటి సి మార్కుల ఆధారంగా సెకండరి గ్రేడ్ టీచర్స్ అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. కావునా, అర్హులైన అభ్యర్థులు తమ బయో డేటాతో పాటుగా 10వ తరగతి, డి ఎడ్ / టిటిౖ ., మార్కుల లిస్ట్, టెట్ మార్కుల లిస్టు, కుల ధవీకరణ పత్రము, ఆదాయ ధవీకరణ పత్రము (తల్లితండ్రుల వార్షిక ఆదాయము రూ.1.00 లక్ష లోపు మాత్రమే), రేషన్ కార్డు, ఆధార్ కార్డు మరియు బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్, 3 పాస్ పోర్ట్ సైజు ఫోటోలు జతపరిచి అందజేయాలన్నారు. పూర్తి వివరముల కొరకు ఈ క్రింద ఫోన్ నెంబర్లను 9849420123, 9441309317 సంప్రదించాలన్నారు.

27న జానపద నృత్యాల పోటీలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జిల్లాస్థాయి సాంప్రదాయ జానపద నృత్య పోటీలు ఈనెల 27న మండలంలోని అంగలూరు ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థలో నిర్వహిస్తున్నట్లు డైట్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ పోటీలకు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల, జూనియర్ కళాశాలలో విద్యార్థులు 12 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలలోపు అర్హులని తెలిపారు. జిల్లాస్థాయి బాల రంగ్ సాంప్రదాయ జానపద నత్యం పోటీలలో తప్పెటగుళ్ళు, కర్ర సాము, చెంచుల వేట, ధింసా, జాలారి, బంజారా అంశాలలో పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన వారు రాష్ట్ర స్థాయి పోటీలకు ఈనెల 29న హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు డైట్ లెక్చలర్ ఎస్ జయశ్రీ 8328214217 నెంబర్కు సంప్రదించాల్సిందిగా కోరారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

- ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డెరెక్టర్ రాహుల్ దేవ్‌శర్మ

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఎక్సైజ్ చట్టాన్ని ఉల్లంఘించి నిబంధనలు అతిక్రమించిన మద్యంషాపులు, బార్ యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డెరెక్టర్ రాహుల్ దేవ్‌శర్మ అన్నారు. ఉయ్యూరులో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ను శనివారం సందర్శించి సిబ్బంది పనితీరును రివ్యూ చేశారు. స్టేషన్ పరిధిలో మద్యం షాపులు, బార్ వివరాలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో షాపులు, బార్‌లు ఇతర వివరాలు సీఐ శేషగిరిరావు తెలియచేశారు. అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసచౌదరి, డీపీఈవో గంగాధర్, రాష్ట్ర టాస్కోర్స్ అసిస్టెంట్ కమిషనర్ వివేక్, ఏఈఎస్ బార్గవ్ తదితరులు స్టేషన్ ను పరిశీలించినవారిలో ఉన్నారు.

మల్లీశ్వరికి డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి-గన్నవరం : విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడు కి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త, సోషల్ ఆక్టివిస్ట్ చెరుకు మల్లీశ్వరికిహోలీ స్పిరిట్ క్రిస్టియన్ విశ్వ విద్యాలయం గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఈ మేరకు శనివారం హైదరాబాద్ యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో ఈమె ఈ అవార్డును అందుకున్నారు. 25 ఏళ్లుగా తాను చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి తనకు డాక్టరేట్ ఇవ్వటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

సైబర్ నేరాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు పోలీస్‌స్టేషన్ పరిధిలోగల చిల్లకల్లు డిపి తండాలో గల ఎంసిఎల్‌లో సైబర్ నేరాలపై జిల్లా పోలీస్ కమిషనర్ పి.రాజశేఖర్ బాబు ఆదేశాలతో రూరల్ డిసిపి మల్లికార్జున రాజు, నందిగామ ఎసిపి తిలక్, జగ్గయ్యపేట సిఐ పి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చిల్లకల్లు, డిపి తండా గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని కొన్ని మోసపూరిత యాప్‌లు, ఒటిపిలు వస్తాయని బ్యాంకు నుంచి ఐటి ఇంటిలిజెన్స్ పోలీస్ ఎస్‌బి అని చెప్పి సిబిఐ అని మోసం చేస్తారని వివరించారు. అలాంటి యాప్, ఒటిపి ఎవరికి చెప్పవద్దని హెచ్చరించారు. ఊర్లు విడిచి వెళ్ళేటప్పుడు లాక్ సిస్టం ఎల్‌హెచ్‌ఎంఎం సిస్టం అనే యాప్ ద్వారా పోలీసు వారు ఇంటికి వచ్చి సిసి కెమెరాలు అమరుస్తారని దొంగతనాలు నియంత్రించవచ్చని తెలిపారు. మైక్ ద్వారా ప్రచారం ఏర్పాటు చేశారు. 112కి కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిల్లకల్లు ఎస్‌ఐ టి.సూర్య శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

జిగురు అట్టలతో దోమ, పురుగు నివారణ

ప్రజాశక్తి - వత్సవాయి : పసుపు, నీలం రంగు గల జిగుటు అట్టలను పొలంలో ఉంచడం వల్ల తామర పురుగులు, పెనుబంక, తెల్లదోమ నియంత్రించొచ్చని వ్యవసాయ కళాశాల విద్యార్థులు పేర్కొన్నారు. పెనుగంచిప్రోలు మండలంలోని అనిగండ్లపాడు గ్రామంలో గ్రామీణ పని అనుభవ కార్యక్రమంలో భాగంగా బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు రైతులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు హర్ష వర్ధన్ రెడ్డి, ఖలీల్, ఆంజనేయులు, దుర్గాప్రసాద్, బాలకోటి రెడ్డి రైతులకు అవగాహన కల్పిస్తూ వారి మన్నలను పొందారు. ఇందులో పి.శ్రీనివాస్ రావు, పి.రామకృష్ణ, పలువురు రైతులు పాల్గొన్నారు. జిగురు అట్టల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల పర్యవేక్షణలో ఈ ప్రాంత రైతుల వ్యవసాయ క్షేత్రాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు తెలిపారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల సబ్‌స్టేషన్ పరిధిలో కంచికచర్ల ఫీడర్-2 ఏరియాలో విద్యుత్‌లైన్ల మరమ్మతుల దృష్ట్యా ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆ శాఖ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కంచికచర్ల పోలీస్‌స్టేషన్, తహశీల్దార్ కార్యాలయం, జుజ్జూరు రోడ్డు, గొట్టుముక్కల రోడ్డు, సొసైటీ రోడ్, వసంత కాలనీ, ఇందిరా కాలనీ, మోడల్ కాలనీ, పొన్నవరం పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం వికాస్ కళాశాల, రంగాపురం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల విద్యాలయం కస్తూరిబాయి గాంధీ విద్యాలయాల్లో విద్యార్థులకు 'భారత రాజ్యాంగం - ఆవశ్యకత' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. తెలుగు అధ్యాపకులు ముంగా జయరాజు ద్వారా 'ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ' స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. విజేతలకు 26న జరిగే రాజ్యాంగ ఆమోద దినోత్సవం వేడుకల కార్యక్రమంలో బహుమతులు ప్రదానం చేయనున్నట్లు సొసైటీ అధ్యక్షుడు చాట్ల విజయకుమార్ తెలిపారు. ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ గౌరవ సలహాదారుడు ప్రత్తిపాటి పాల్ ఇమ్మానుయేలు పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వికాస్ కళాశాల ప్రిన్సిపాల్ డాకారపు శ్రీనివాసరావు, గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ తబిత, కస్తూరిబా గాంధీ విద్యాలయం ప్రిన్సిపాల్ శ్యామల, సిబ్బంది పాల్గొన్నారు.

26న ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - వత్సవాయి : ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా 26న నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.వి.ఆంజనేయులు, కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి చినుమోలు సైదులు కోరారు. ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ రైతు, కౌలురైతు సంఘం ఆధ్వర్యంలో వత్సవాయిలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.రాము, రైతులు రామారావు, పారా శ్రీను, సూరయ్య, ఏసుపొగు వెంకటరత్నం కూరపాటి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** మండలంలోని షేర్ మహమ్మద్ పేట హనుమంచిపల్లి గ్రామాలలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కోటా కృష్ణ మాట్లాడారు. ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున తరలివచ్చి ధర్నాను జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దాశరధి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. **చందర్లపాడు :** సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు మేరకు చందర్లపాడు బస్టాండ్ సెంటర్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి వేల్పులే ఏసోబు మాట్లా డారు. 26న రైతుసంఘాలు, కార్మికసంఘాలు, మహిళాసంఘాలు, ప్రజా సంఘాలు 'హెచ్చరిక నోటీసు'ను అందజేయనున్నట్లు తెలిపారు. బిల్డింగ్ వర్కర్స్ మండల అధ్యక్షులు తోట రామారావు, పాల్గొన్నారు.

వత్సవాయిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

చందర్లపాడులో...

నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసేలా చర్యలు చేపడుతున్నట్లు ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సూచించారు. మండలంలోని వేదాద్రి గ్రామంలో విద్యుత్ శాఖ అధికారులతో కలిసి ఆర్‌డిఎస్‌ఎస్ పథకం ద్వారా ఏర్పాటు చేయనున్న విద్యుత్ సరఫరా లైన్లను తాతయ్య ప్రారంభించారు. అనంతరం రాజగోపాల్ మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రతి గ్రామంలో ఇప్పటివరకు త్రీఫేస్ లైన్ల ద్వారా కరెంటు సరఫరా అవుతున్నట్లు దీనివల్ల వర్షాలు, గాలి దుమ్ములు వంటి సమయాల్లో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సమస్యను అధిగమించేలా ప్రతి గ్రామంలో గతంలో ఉన్న త్రీఫేస్ లైన్‌ను తొలగించి ఆ స్థానాల్లో సింగిల్ ఫేస్‌లైన్ ఏర్పాటు చేసి నిరంతరం కరెంటు ఉండేలా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని మొత్తం 75 కిలోమీటర్ల 11 కెవి లైను సపరేట్ చేస్తున్నట్లు తెలిపారు. 100 కె.వి, 63 కెవి, 25 కేవి గ్రామాల్లో విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేకంగా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పైలెట్ ప్రాజెక్టుగా ముందుగా వేదాద్రి గ్రామంతో పాటు షేర్ మహమ్మద్ పేట, అనిగండ్లపాడు, గుమ్మడిదూరు, పోలంపల్లి వంటి గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్లు ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ శ్రీరాం తాతయ్య

రహదారులు గోతులమయం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు నగర పంచాయతీలో ప్రధాన రహదారులు గోతులతో ప్రయాణానికి ఆటంకం కలిగిస్తున్నాయి. అధికారులు, ప్రజా ప్రతినిధులు మాత్రం ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే రాజస్థాన్ టీ స్టాల్ సెంటర్ వద్ద ద్విచక్ర వాహనదారులు పడరాని పాట్లు పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులతోనే కాకుండా పాత తిరువూరు డిగ్రీ కళాశాలకు వెళ్లే రోడ్డు రామాలయం వద్ద, మెయిన్ రోడ్డు శివాలయం గుడి ఎదురుగా ఉన్న కోకిలం పాడు వెళ్లే రోడ్డు, బస్టాండ్ అవుట్ గేటు నుండి సూర్యా రెస్టారెంట్ రోడ్డు కార్లు, ఆటోలు, ట్రాక్టర్లు, స్కూల్ బస్సులతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఈ రహదారులు ధ్వంసమై గోతులమయం కావడంతో వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా కోకిలంపాడు వెళ్లే రోడ్డులో నగర పంచాయతీ కార్యాలయం, ప్రభుత్వాసుపత్రి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కార్యాలయం, ఆర్అండ్‌బి సబ్ డివిజన్ కార్యాలయం, గ్యాస్ కంపెనీ, అగ్నిమాపక కేంద్ర కార్యాలయం, 108 కార్యాలయం, జిల్లా పరిషత్ బాలి కోన్నత పాఠశాల తదితర ముఖ్యమైన ప్రజా ప్రయోజనాల కార్యాలయాలు అధికంగా ఉన్నాయి. అధికారులు కూడా ప్రయాణిస్తున్నా గోతులను పూడ్చించటంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

గోతులమయంగా ఉన్న రహదారి

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి - కంచికచర్ల : ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలల్లో పనిచేస్తున్న శానిటేషన్ (ఆయా) వర్కర్లకు 5 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు డిమాండ్ చేశారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే శానిటేషన్ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సోమేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో అట్టడుగున ఉన్న పేదవర్గాల వారు ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో అనేక దశాబ్దాలుగా పారిశుధ్య కార్మికులుగా అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారన్నారు. వీరికి దాదాపుగా 4 నెలల నుండి వేతనాలు పెడింగ్‌లో ఉన్నాయన్నారు. జూలై, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ 4 నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. 300 మంది విద్యార్థులకు ఒక ఆయా ఉండటం వల్ల ఆయాలపై పనిభారం పెరిగిందని, 50 మంది విద్యార్థులకు ఒక ఆయాను నియమించాలని విజ్ఞప్తి చేశారు. పారిశుధ్య సిబ్బందికి వేతనాలు పెంచి, శానిటేషన్ కిట్లు అందజేయాలని కోరారు. సిఐటియు మండల కార్యదర్శి బి.భూషణం తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్ సిబ్బందితో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - నందిగామ : ఆనారోగ్య బాధితులకు ప్రభుత్వ విప్, నందిగామ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య శనివారం కాకానీ నగర్ కార్యాలయంలో సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఆపరేషన్, వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం మంజూరు చేసిన రూ:58,29,169ల చెక్కులను 46 మందికి శనివారం పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేదరిక నిర్మూలనే ఎజెండాగా సిఎం చంద్రబాబు విజన్-2047 ఆవిష్కరించారన్నారు. రాష్ట్రంలోని సహజ వనరులను వినియోగించుకుంటూ, రాష్ట్ర స్థితిగతులు పూర్తిగా మార్చేలా స్వర్ణాంధ్రప్రదేశ్-2047 పేరుతో 10 సూత్రాల ప్రణాళికను టీడీపీ కూటమి ప్రభుత్వం సిద్ధం చేసిందని అన్నారు. ఈ సందర్భంగా కూటమి నేతలు, అధికారులు సౌమ్యను మర్యాదపూర్వకంగా కలిశారు.

కరపత్రం విడుదల చేస్తున్న నాయకులు

యుటిఎఫ్ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ఈ నెల 24న ఎంబివికె భవన్ విజయవాడలో జరగబోయే జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కుక్కడపు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. రెడ్డిగూడెం ఉన్నత పాఠశాలలో జరిగిన యుటిఎఫ్ రెడ్డిగూడెం మండల సమావేశంలో పాల్గొన్న ఆయన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు బిసిహెచ్.వి.సూర్యనారాయణ, పి.భవాని, మండల అధ్యక్షులు కట్టా రవి బాబు, ప్రధాన కార్యదర్శి పి.సుబ్రహ్మణ్యం, మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - తిరువూరు : చైతన్య స్కూల్ ఆధ్వర్యంలో సేఫ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా తిరువూరు పట్టణంలో విద్యార్థులు ట్రాఫిక్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని సిఐ కె.గిరిబాబు, సెక్టార్ -1 ఎస్సై కెవిజివి సత్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. సిఐ మాట్లాడుతూ సురక్షిత ప్రయాణానికి ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని సూచించారు. వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణం సాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైతన్య విద్యా సంస్థలు ఎజిఎం మురళీకృష్ణ, ఆర్ఐ నరేంద్ర, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైకిళ్లు అందజేత

ప్రజాశక్తి - తిరువూరు : వసతి గృహం నుండి కళాశాలకు నడిచి వెళ్ళేందుకు ఇబ్బందులు పడుతున్న 10మంది విద్యార్థులకు ఎంఎల్ఎ కొలికపూడి శ్రీనివాసరావు సైకిళ్లు వితరణచేశారు. రాజుపేట బాలికల హాస్టల్ నుండి పాత తిరువూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళ్లాలంటే సుమారు రెండున్నర కిలో మీటర్ల దూరం ఉంది. ఇటీవల ఎంఎల్ఎ డిగ్రీ కళాశాలలో నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వెళ్లిన సమయంలో విద్యార్థులు ఈ సమస్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన స్పందించి శనివారం సైకిళ్లు అందజేశారు.

విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : శ్రీ సత్య సాయి బాబా 99వ జయంతి ఉత్సవాల్లో భాగంగా జగ్గయ్యపేట శ్రీ సత్య సాయి బాబా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారు. నాగార్జున హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న వైష్ణవి మొదటి బహుమతి, రామ్ చరణ్ రెండో బహుమతి పొందారు. బహుమతులు పొందిన విద్యార్థులను యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

ఫార్మసీ రంగంలో అవకాశాలు పుష్కలం

బందరులో మాట్లాడుతున్న డ్రగ్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : ఫార్మసీ రంగంలో ఉపాధి అవకాశాలు పుష్కలంగా వుంటాయని, భవిష్యత్ ఫార్మా రంగందే అని డ్రగ్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ పేర్కొన్నారు. శనివారం కృష్ణా విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో 63వ జాతీయ ఫార్మా వారోత్సవాలు ముగింపు వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఫార్మసిస్టుల సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటే మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. రోగులకు ఫార్మసిస్టులకు మించిన కౌన్సిలర్ మరొకరు ఉండరు అని అన్నారు. విశ్వవి ద్యాలయ రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు మాట్లా డుతూ వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నా యని వాటిని అందిపుచ్చుకోవాలని ఉద్బోధించారు. గాలి, నీరు కలిషితమవుతున్న పరిస్థితుల్లో ఫార్మసీ విద్యార్థులు భవిష్యత్ లో కీలకమైన పాత్ర పోషించాల్సి వుంటుందన్నారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీన్ ఆచార్య మారుతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పలు అంశాలపై నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ కళాశాలలో ఇండియన్ ఫార్మసిటికల్ అసోసియేషన్ గుడ్లవల్లేరు శాఖ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న జాతీయ ఫార్మసీ వారోత్సవాలు శనివారంతో ముగిశాయి. ఈ సంవత్సరం ఆరోగ్యం, ఫార్మసీ గురించి ఆలోచించడం అనే అంశాలు అంశంపై వారోత్సవాలను నిర్వహించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మణరావు తెలిపారు. ఈ వారం రోజుల కార్యక్రమంలో భాగంగా తొలిరోజు గ్రామంలోని కుటుంబాలను సందర్శించి వారికి శారీరక వ్యాయామం, ఆరోగ్య సంరక్షణపై ప్రాథమిక సమాచారాన్ని పొందుపరిచిన కరపత్రాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఫార్మసీ సేవలు మీకు చేరువలో అనే డిజిటల్ ఆరోగ్య టూల్స్ పై రైల్వే స్టేషన్లు బస్ స్టేషన్లు మరియు స్థానిక దుకాణాలు మొదలగు ప్రజల సంచరించే ప్రదేశాలలో ఫార్మసీ సేవలపై పోస్టర్స్ ప్రదర్శించారు. చివరి రోజు శనివారం గుడ్లవల్లేరు ప్రధాన సెంటర్లు వీధి నాటకం, సాంస్కృతిక ప్రదర్శన ద్వారా ప్రజలకు ఆరోగ్య శైలిపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ తో పాటు ఐపీఎ గుడ్లవల్లేరు శాఖ ప్రెసిడెంట్ డాక్టర్ పి రవిశ, వైస్ ప్రెసిడెంట్ కే పరిమళ, సెక్రటరీ డాక్టర్ ఏసాయి ధాత్రి , సభ్యులు ఎస్కే నాగుల్ మీరావలి, ఇండియన్ ఫార్మసిటికల్ అసోసియేషన్ స్టూడెంట్స్ ఫోరం విద్యార్థులు పాల్గొన్నారు.

మూడు నెలల పింఛను ఒకేసారి పొందొచ్చు : ఎంపిడిఒ

ప్రజాశక్తి-అవనిగడ్డ : వివిధ కారణాలతో ఒక నెలలో పింఛన్ పొందలేకపోతే మూడు నెలలైనా పెన్షన్ పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తున్నట్లు ఎంపీడీవో ఏం మర్యాదదేవి తెలిపారు. శనివారం అవనిగడ్డలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ సామాజిక పెన్షన్లు పొందే లబ్ధిదారులు అనారోగ్యంతో ఇతర ప్రాంతాల్లో ఉండి పింఛన్ పొందలేకపోతే రెండు నెలల తర్వాత మూడో నెలలో లబ్ధిదారులకు పింఛన్ అందజేయనున్నట్లు చెప్పారు. ఇది నవంబర్ 1 2024 నుండి అమల్లోకి వస్తుందని తెలిపారు. అదేవిధంగా 1 నవంబర్ 2024 తేదీ అనంతరం పింఛనుదారుడు మరణించిన ఆ పింఛను సంబంధిత వ్యక్తి మరణించిన ధ్రువపత్రం పరిశీలించి తదుపరి నెల 15వ తేదీ లోపు స్పౌస్ పింఛన్ అందజేస్తామని ఎంపీడీవో తెలిపారు

ఎన్‌టిఆర్ స్టేడియం కమిటీ ఎన్నికల్లో యలవర్తి ప్యానల్ ఏకగ్రీవం

ప్రజాశక్తి - గుడివాడ : నందమూరి తారక రామారావు క్రీడా ప్రాంగణం (ఎన్టీఆర్ స్టేడియం) కమిటికి జరిగిన ఎన్నికల్లో యలవర్తి శ్రీనివాసరావు ప్యానల్ ఏకగ్రీవంగా ఎన్నికైంది. శనివారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియం నూతన కమిటికి ఆర్‌డివో బాలసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావులు బలపర్చిన మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ప్యానల్‌లో 14 మంది పోటీల్లో నిలిచారు. వీరిపై పోటికి వేరే ప్యానల్ ఎవరూ నిలబడక పోవడంతో ఎన్నికల అధికారి, స్టేడియం కమిటి కార్యదర్శి, ఆర్‌డివో బాలసుబ్రహ్మణం ఎన్నికల్లో యలవర్తి ప్యానల్ కమిటి ఉపాధ్యక్షుడిగా యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శిగా కిలారపు రంగప్రసాద్‌లతో పాటు 12 మంది ఎగ్జిక్యూటివ్ సభ్యులను ఏకగ్రీవం అయినట్లు ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావులు సభ్యులను సత్కరించారు.

గోతులు పూడ్చాలని నిరసన తెలుపుతున్న దృశ్యం

పులిగడ్డ అక్విడెక్ట్ గేట్లు పరిశీలన

ప్రజాశక్తి-మోపిదేవి : ఇరిగేషన్ రంగానికి జవసత్వాలు కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శనివారం మోపిదేవి వార్పు వద్ద పులిగడ్డ అక్విడెక్ట్ ఎల్.ఎఫ్.ఆర్.కు రూ.8 లక్షల 70 వేలతో నూతనంగా ఏర్పాటు చేసిన ఏడు గేట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివిసీమ కల్పతరువు పులిగడ్డ ఆక్విడెక్టును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. స్టేట్ డిజాస్టర్ మిటిగేషన్ ఫండ్స్ నుంచి రూ.రెండు కోట్ల 83 లక్షలతో తొమ్మిది అభివద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ నిధుల్లో పులిగడ్డ ఆక్విడెక్టు సమగ్ర అభివద్ధికి రూ.కోటీ ఇరవై లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, టీడీపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, తెలుగు యువత రాష్ట్ర నాయకులు రావి రత్నగిరి, ఇరిగేషన్ శాఖ ఇంచార్జి డీఈఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

గోతులు పూడ్చాలని నిరసన

ప్రజాశక్తి - గుడివాడ : పట్టణంలోని నడిబొడ్డులో రోడ్డు పూర్తిగా ధ్వంసమై గోతులు పడి ప్రజలు అనేక ఇబ్బందులు గురవుతున్నారని, వెంటనే రోడ్డు మరమ్మతులు చేయాలని కోరుతూ సిపిఎం నాయకులు నిరసన తెలిపారు. శనివారం స్థానిక బస్టాండు నుండి ఏజికె వరకు వెళ్ళే రహదారి పూర్తిగా ధ్వంసం అయిన రోడ్డు వద్ద సిపిఎం నాయకులు ఆర్‌సిపి రెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటి సభ్యురాలు పి.రజిని, పార్టీ సభ్యులు ఆర్ కొండ, ఎల్.సురేంద్ర, ఏ.విజయ్‌కుమార్, నాని తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగంపై విద్యార్థులకు పరీక్ష

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని శనివారం మచిలీపట్నం ఆర్‌సిఎం పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు. విన్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పోతరాజు రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ డా. బిఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రపై నిర్వహించిన పరీక్షలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్ ప్రమీల పర్యవేక్షించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఈ నెల 26 న ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులు అందజేయనున్నట్లు సంస్థ అధ్యక్షులు పి రవీంద్ర కుమార్ తెలిపారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-గన్నవరం : చిన్న నాటి నుంచే గ్రంథాలయాలకు రావాలని అధికారి కపానందం అన్నారు. మండలంలోని పురుషోత్త పట్నం శాఖా గ్రంథాలయంలో పుస్తక పఠనంలో రాణించిన డి.సాత్విక్‌కు శనివారం మెమెంటోను అందజేశారు. ఈ సందర్భంగా కపానందం మాట్లాడుతూ చిన్నారులు పుస్తక పఠనాలు అలవరుచుకోవాలన్నారు. చదువుతో పాటు గ్రంథాలయాలకు వెళుతూ వాటి విలువలను తెలుసుకోవాలన్నారు. అనంతరం బుక్‌రీడింగ్లో రాణించిన విద్యార్థి దొండపాటి సాత్విక్కు టోను గ్రంథాలయ అధికారి కపానందం అందజేశారు. గుమ్మడి వెంకట్రా మయ్య, కొణసాని నాగభూషణం, యలమంచిలి ప్రసాదరావు, రికార్డు అసిస్టెంట్ బాబూరావు తదితరులు పాల్గొన్నారు

కెయులో ఎన్‌సిసి డే వేడుకలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలలోని నేషనల్ క్యాడెట్స్ కార్ప్స్ (ఎన్‌సీసీ) ఆధ్వర్యంలో శనివారం ఎన్‌సీసీ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డా.ఆర్. విజయ కుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్‌సీసీ డే అంటే కేవలం ఒక వేడుక మాత్రమే కాకుండా, దేశ భక్తి, క్రమశిక్షణ, సామాజిక సేవ వంటి విలువలను ప్రతిఫలించే ప్రత్యేక దినమని పేర్కొన్నారు. ఎన్‌సిసి ద్వారా విద్యార్థులు జీవితానికి అవసరమైన అనేక నేర్పులను సొంతం చేసుకోవచ్చని, ఇది విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఎన్సీసీ క్యాడెట్లకు వివిధ శిక్షణా శిబిరాలకు సంబంధించిన సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా ప్రదర్శించారు. కార్యక్రమంలో అసోసియేట్ ఎన్సిసి ఆఫీసర్ డాక్టర్ డి.రామశేఖర రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, సహ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయం పట్ల హర్షం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : వివిధ రాష్ట్రాల ఎన్నికలు, ఉప ఎన్నికల ఫలితాలపై మచిలీపట్నం అసెంబ్లీ కాంగ్రెస్ కోఆర్డినేటర్ అబ్దుల్ మతీన్ హర్షం వ్యక్తం చేశారు. కేరళలోని వాయనాడ్ పార్లమెంటు స్థానానికి ఉపఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ 4 లక్షల పైచిలుకు మెజార్టీతో ఘనవిజయం సాధించడం సంతోషకరమని తెలిపారు. రాబోవు రోజుల్లో రాహుల్, ప్రియాంక దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని ఇండియా కూటమిని గెలుపు తీరాలకు తీసుకువెళ్తారని ఆశా భావం వ్యక్తం చేశారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : వాయినాడ్ పార్లమెంట్ ఉపఎన్నికలలో ప్రియాంక గాంధీ విజయం సాధించడం పట్ల అవనిగడ్డ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అందే శ్రీరామ్ మూర్తి హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రియాంక విజయం భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే దానికి శుభ సూచకమని తెలిపారు. 4 లక్షలకు పైగా మెజారిటీ సాధించి చరిత్ర సష్టించారని శ్రీరామ మూర్తి హర్షం వ్యక్తం చేశారు.

సంపూర్ణమ్మ మృతికి నివాళులు

ప్రజాశక్తి-పమిడిముక్కల : విద్యార్థులకు ఎన్నో విద్యాబుద్ధులు నేర్పి వారు ఉన్నత శిఖరాలకు వెళ్లడానికి తోడ్పడిన రిటైర్డ్ ఉపాధ్యా యురాలు అంగలకుదురు సంపూర్ణమ్మ(84) వయోభారంతో పమిడిముక్కల గ్రామంలో శనివారం మృతిచెందారు. ఆమె పార్థీవ దేహానికి పలువురు ఉపాధ్యాయులు నివాళు లర్పించారు. ఆమె మృతి తీరనిలోటు అని అగ్నిపర్రు పాఠశాల ఉపాధ్యాయులు రవికుమార్ అన్నారు. పమిడిముక్కల మండలంలో లంకపల్లి, దుడిపూడిపాలెం, పమిడిముక్కలలో పనిచేశారు.

నీటి సంఘం ఎన్నికలకు దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-పమిడిముక్కల : డిసెంబర్ నెలలో జరిగే నీటి సంఘం ఎన్నికల్లో పమిడిముక్కల మండలం నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పమిడిముక్కల ఇరిగేషన్ ఎఇ వీరాంజనేయులు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ రైతులకు వరి పంట, రెండో పంట అపరాలకు నీరు నిల్వ ఉందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీటిని కాలువల ద్వారా సరఫరా చేస్తున్నామని తెలిపారు. కృష్ణాపురం, పమిడిముక్కల ఛానల్ ద్వారా కాలువలకు మరమ్మతులు జనవరిలో టెండర్లను పిలిచి ఏప్రిల్‌లో పూర్తి చేస్తామన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో పనులు వేగవంతం చేస్తామన్నారు.

296 మందికి ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ డాక్టర్ నర్రా గంగాధరరావు ఆర్థిక వితరణతో మండలంలోని వడ్లమన్నాడు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు 296 మందికి ఉచిత కంటి పరీక్షలను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ లయన్స్ క్లబ్ సభ్యులు పూర్ణచంద్రప్రసాద్ యలమంచిలి, మేరుగు పెరుమాళ్ళు, పెన్నేరు ప్రభాకరరావు, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

26న నారాయణమూర్తి జయంతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల కేంద్రమైన గుడ్లవల్లేరు సమగ్రాభివృద్ధిలో కీలక పాత్ర గల ప్రముఖులు అడ్సుమిల్లి అశ్వర్థ నారాయణమూర్తి 119వ జయంతిని ఈనెల 26వ తేదీ ఎ.ఎ.ఎన్.ఎం అండ్ వి.వి.ఆర్.ఎస్.ఆర్ పాలిటెక్నిక్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు మేనేజింగ్ ట్రస్టీ వల్లూరుపల్లి రామకష్ణ తెలిపారు. పేద వృద్ధులకు వస్త్ర దానం, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

అదానీ ఆర్థిక కుంభకోణాలు - స్మార్ట్‌మీటర్లపై ఆందోళనలు

విద్యుత్ వినియోగదారులకు ఉరితాళ్లుగా తయారైన 'ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల' వ్యవహారం ప్రస్తుతం పెద్ద చర్చనీయాంశంగా మారింది. టిడిపి కూటమి ప్రభుత్వం ప్రస్తుతం భారం మోపనున్న రూ.17 వేల కోట్ల ట్రూ అప్ (సర్దుబాటు) ఛార్జీలతో పాటు స్మార్ట్ మీటర్ల భారాలకు వ్యతిరేకంగా ఉమ్మడి కృష్ణాజిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వామపక్షాలు, ప్రజలు పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. అంతర్జాతీయ ఆర్థిక నేరస్తుడయిన అదానీ ఆర్థిక కుంభకోణాలు వెలుగు చూస్తున్న క్రమంలో కేంద్రంలోని మోడీ ఆదేశాల మేరకు గత వైసిపి ప్రభుత్వం చేసుకున్న మోసపూరిత, భారాల విద్యుత్ ఒప్పందాల సందర్భంగా రూ.17వేల కోట్లు నాటి ప్రభుత్వంలోని పెద్దలకు ముడుపులు ముట్టాయని అమెరికాలోని దర్యాప్తు సంస్థలే నిర్ధారణకు రావడంతో ఇక్కడి పలు రాజకీయపక్షాలు, ప్రజాతంత్రవాదులు, ప్రజలు పెద్ద ఎత్తున మండిపడుతున్నారు. భారీ స్థాయి అవినీతి అక్రమాల నడుమ వేల కోట్ల భారాలు మోపే విద్యుత్ ఒప్పందాలను తూచా తప్పకుండా చంద్రబాబు కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంది. అదానీ కంపెనీలకు వేల కోట్లు లాభాలు చేకూర్చే ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లను రద్దు చేసుకోవాలని ఉమ్మడి కృష్ణాజిల్లాలో ప్రజలు, వామపక్షాలు, ఇతర రాజకీయ పక్షాలు సైతం పెద్ద ఎత్తున వ్యతిరేకిస్తున్నారు. ధర్నాలు, రౌండ్‌టేబుల్ సమావేశాలు, కరపత్రాల పంపిణీ తదితర రూపాల్లో ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారు. ఈ లోపభూయిష్టమైన, భారాలు మోపే విద్యుత్ ఒప్పందాలు, ట్రూ అప్ చార్జీలు, స్మార్ట్ మీటర్ల గుట్టును, వాటి ప్రమాదాన్ని తొలి సారిగా సిపిఎం బయట ప్రపంచానికి తెలియజేయగా, ఆదానీ కుంభకోణాలు బయటపడటం, ఒప్పందాల సమయములో జరిగిన వందల కోట్ల ముడుపుల భాగోతం సైతం నేడు రుజువు కావడంతో ప్రతి ఒక్కరూ ఆలోచనలో పడ్డారు. గత నాలుగైదు మాసాల నుంచి వివిధ రూపాల్లో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు జరుగుతూ...నేడు ఉధృతమవుతున్నాయి. విజయవాడ నగరంలో అక్కడక్కడ కమర్షియల్ కాంప్లెక్స్‌లకు బిగిస్తున్న స్మార్ట్‌మీటర్ల విషయాన్ని తెలుసుకుంటున్న సిపిఎం, ఇతర

వీక్షణం

ప్రజాసంఘాలు, విద్యుత్ భారాల వ్యతిరేక పోరాట ఐక్యవేదిక నేతలు అడ్డుకుంటూ...ఆందోళనలకు దిగుతున్నారు. ప్రజల నిరసనల మధ్య విద్యుత్ అధికారులు స్మార్ట్‌మీటర్ల ఏర్పాటును తాత్కాలికంగా వాయిదా వేసుకోక తప్పడం లేదు. గృహాలకు బిగించే ఒక్కొక్క స్మార్ట్ మీటర్ రూ.13 వేలు, అదే కమర్షియల్‌కు బిగించే మీటర్లు రూ.30 వేలు భరించాల్సి ఉంటుంది. ఈ భారాన్ని వచ్చే విద్యుత్ ఛార్జీల్లో కలిపి 96 నెలల పాటు బయటకు భారం అనిపించకుండా ముక్కుపిండి వసూలు చేస్తారు. విజయవాడ నగర వ్యాప్తంగా లక్ష గృహాలకు, మరో 70 వేల వరకు కమర్షియల్ (క్యాటగిరి-2) కింద స్మార్ట్ మీటర్లను బిగించడానికి అదానీ కంపెనీ ప్రతినిధులతో పాటు విద్యుత్ అధికారులు రంగం సిద్ధం చేశారు. క్యాటగిరీ-1 కింద నగరంలోని వేలాది ప్రభుత్వ కార్యాలయాలకు ఇప్పటికే బిగించడం పూర్తి చేసిన అధికారులు, కమర్షియల్ కాంప్లెక్స్‌లకు బిగిస్తున్నారు. స్థానిక గాంధీనగర్ దత్త కాంప్లెక్స్‌లో స్మార్ట్‌మీటర్లు బిగిస్తున్న విషయాన్ని తెలుసుకున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు, ఆపార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, ఇతరనేతలు ఆ ప్రాంతానికి చేరుకొని, స్మార్ట్‌మీటర్ల బిగింపును అడ్డుకొని, పెద్దఎత్తున నిరసన తెలిపారు. సింగ్‌నగర్, ఇతర ప్రాంతాల్లో కూడా ఆపార్టీ నిరసనలు తెలుపుతుంది. శుక్రవారం ఆదానితో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలన్నింటినీ రద్దు చేసుకోవాలని కూటమి ప్రభుత్వం రద్దుచేసుకోవాలని బీసెంట్ రోడ్డులో సిపిఎం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించింది. క్రమంగా కమర్షియల్ కాంప్లెక్స్ వారు, ప్రజలు కూడా వీధుల్లోకి వచ్చి అడ్డుకునే వాతావరణం తయారయింది. ఎక్కడ ప్రజల నుంచి నిరసనలు ఎదుర్కోవాల్సి వస్తుందోననే భయంతో కూటమి ప్రభుత్వం విద్యుత్ భారాలు మోపుతుందని చేసేది లేక వైసిపి కూడా మీడియాకు ఎక్కాల్సి వస్తోంది. ఈ ఒప్పందాలను కుదుర్చుకొని, భారాలకు ఆ పార్టీ ప్రస్తుతం సన్నాయి నొక్కులు నొక్కుతుందని వామపక్షాలు విమర్శిస్తున్నాయి.

- విహెచ్‌ఆర్

పోలింగ్ బూత్‌ను సందర్శించిన తహశీల్దార్ సుశీలదేవి

ఓటర్ల జాబితా సవరణకు 12 దరఖాస్తులు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ఓటర్ల జాబితా సవరణకు 12 దరఖాస్తులు వచ్చినట్లు తహశీల్దార్ సుశీలదేవి తెలిపారు. మండలం లో శనివారం నిర్వహిం చిన స్పెషల్ కాంపైనింగ్ డే సందర్భంగా జిల్లాపరిషత్ హైస్కూల్‌లో ఉన్న పోలింగ్ బూత్‌లను తహశీల్దార్ సుశీలదేవి సందర్శించారు. ఓటర్లకు బిఎల్‌ఒలకు తగు సూచనలు చేశారు. ఇందులో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గంధం పుల్లయ్య పాల్గొన్నారు.

విజేతలకు అభినందన

ప్రజాశక్తి - తిరువూరు : నవంబర్ 14 నుంచి 20 వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా తిరువూరు గ్రంథాలయంలో నిర్వహించిన వివిధ పోటీల్లో విద్యార్థులను శనివారం అభినందించారు. శ్రీనిధి పాఠశాల ప్రిన్సిపల్ ఆర్.వెంకట్ నారాయణ మాట్లాడుతూ విచిత్ర వేషధారణ, వ్యాసరచన క్విజ్ కాంపిటీషన్, దేశభక్తి గేయాలు, మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్, కరాటే తదితర ఆటల పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభ చాటారన్నారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు పాఠశాల కరెస్పాండెంట్ ఎం.కిషోర్‌బాబు, ఉపాధ్యాయులు అభినందించారు.

దేవరాజుకు అభినందన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట పట్టణ వాసి అధ్యాపకులు మేదర విజయదేవరాజుకు నాగార్జున యూనివర్శిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. డాక్టర్ ఎస్తేరు సునీల పర్యవేక్షణలో 'స్పిరిచువల్ ఇంటిలిజెన్స్ పర్సనాలిటీ ట్రెయిట్స్ అండ్ వర్క్ ఎథిక్స్ ఆఫ్ సెకండరీ స్కూల్ టీచర్స్' అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ ప్రకటించింది. దేవరాజు డాక్టరేట్ అందుకోవటంపై కుటుంబ సభ్యులు, మిత్రులు అభినందించారు.

కళాకారులకు అండగా శ్రీ కళా వేదిక

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : వివిధ కళలను ప్రదర్శించే కళాకారులకు ఒక వేదికగా శ్రీకళావేదిక నిలిచేందుకు ముందుకు రావడం హర్షనీయమని శాసనసభ్యుడు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. శ్రీ కళావేదిక చైర్మన్ తట్టా రంగ రామానుజం కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు కొండూరు వెంకట నాగేశ్వరరావు, పలువురు కవులు, రచయితలు, కళాకారులు, గాయకులు, నాటక రంగ కళాకారులు, సాంప్రదాయ నృత్యాల ప్రముఖులు ఎంఎల్‌ఎ శ్రీరాం తాతయ్యను కలిసి శ్రీ కళావేదిక ఏర్పాటు ముఖ్య ఉద్దేశాన్ని తెలిపారు. డిసెంబర్ 8న పట్టణంలోని ఉక్కు కళావేదికలో శ్రీ కళావేదిక మొదటి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎల్‌ఎ తాతయ్యను ఆహ్వానించారు. ఎంఎల్‌ఎ మాట్లాడుతూ ఎంతో మంది ప్రముఖ కళాకారులు జగ్గయ్యపేట ప్రాంతంలో ఉన్నారని వారందరికీ వేదికగా అండగా ఉండేందుకు శ్రీకాళ వేదిక కమిటీ ఏర్పాటు అవడం శుభపరిణామం అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వడ్డేపల్లి శ్రీనివాసరావు, పరసా శ్రీనివాసరావు, మీసాల బాబ్జి, సరికొండ నరసింహారాజు, కాండూరి తిరు వెంగళ ఆచార్యులు, రంగస్థలం నటుడు రమణ, ఆకుల స్వాతి కుమార్, చిన్నం సీతారామకృష్ణ ప్రసాద్, అల్లి రవిచంద్, ఇతర కళాకారులు, కళఅభిమానులు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం అమ్మవారి ఆలయానికి సుప్రీమ్ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్‌విఎన్ భట్టి శనివారం దుర్గమ్మ దర్శనానికి విచ్చేశారు. వీరికి ఆలయ ఉప కార్యనిర్వాహణాధికారి ఎమ్.రత్నరాజు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి ఆలయ వేద పండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ డిప్యూటీ ఇఒ శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

స్మార్ట్ మీటర్లు పెట్టొద్దని ధర్నా

ప్రజాశక్తి - విజయవాడ : ఆదాని స్మార్ట్ మీటర్లు పెట్టొద్దని ట్రూ అప్ (సర్దుబాటు) ఛార్జీల పేరిట కరెంటు ఛార్జీలు పెంచొద్దని సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వాంబే కాలనీ 60వ డివిజన్ జంధ్యాల దక్షిణామూర్తి స్కూల్ మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.దుర్గారావు మాట్లాడుతూ గతంలో వై.సి.పి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు ఒప్పందం చేసుకునే సందర్భంలో ప్రజలు సిపిఎం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించిన సందర్భంగా ఆనాడు ప్రతిపక్షంగా ఉన్న టిడిపి తాము అధికారంలోకి వస్తే స్మార్ట్ మీటర్లు ఒప్పందాన్ని రద్దు చేస్తామని ట్రూ అప్, (సర్దుబాటు) ఛార్జీల పేరిట కరెంటు ఛార్జీలు పెంచమని ఎక్కడైనా స్మార్ట్ మీటర్లు పెడితే స్మార్ట్ మీటర్లను పగలగొట్టండని చెప్పిందని గుర్తు చేశారు. కానీ టిడిపి కూటమి ప్రభుత్వం నేడు స్మార్ట్ మీటర్లు బిగించడం సిగ్గుచేటన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రధాని మోడీ అదానికి అంటకాగుతూ స్మార్ట్ మీటర్లకు

ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

అనుమతినిస్తే టిడిపి కూటమి ప్రభుత్వం వ్యతిరేకించాల్సింది పోయి స్మార్ట్ మీటర్లు బిగించడం ప్రజలకు ఇచ్చిన మాట తప్పడం కాదా అని ప్రశ్నించారు. అదానీని అరెస్టు చేసి విద్యుత్ ఒప్పందాలు రద్దు చేయాలని లేని పక్షంలో మరో విద్యుత్ పోరాటం ప్రారంభమవుతుందని. దీనికి టిడిపి కూటమి ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. సిపిఎం నగర కమిటీ సభ్యులు ఎస్కె పీరు సాహెబ్, శాఖ కార్యదర్శి ఎ.రత్నకుమారి, డి.రజిని, ఎస్.అప్పన్న, కె.రంగస్వామి, ఎస్.సత్యనారాయణ, ఎన్.మహేష్, పి.రవి, పాల్గొన్నారు.

సింక్రోనస్ ప్రైమరీ డ్యూయల్ కేన్సర్‌కు చికిత్స విజయవంతం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : రొమ్ము, గర్భాశయం రెండింటినీ ప్రభావితం చేసే అరుదైన సింక్రోనస్ ప్రైమరీ డ్యూయల్ కేన్సర్‌తో బాధపడుతున్న 61 ఏళ్ల మహిళకు మంగళగిరిలోని అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ (ఏవోఐ) విజయవంతంగా చికిత్స అందించింది. ఈ సందర్భంగా హాస్పిటల్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ సంక్లిష్టమైన కేసుకు చికిత్స అందించటం కోసం డాక్టర్ ఎన్.సుబ్బారావు, డాక్టర్ కళ్యాణ్ పోలవరపు, డాక్టర్ ఎస్.మణికుమార్ నేతృత్వంలోని బృందం బహుళ అంచెల చికిత్సా విధానం అనుసరించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోగికి పరీక్షలు నిర్వహించగా గర్భాశయ కేన్సర్ నిర్ధారణయినట్లు తెలిపారు. ఎడమ ఆక్సిలరీ లింఫ్ నోడ్లలో కేన్సర్ కణాలున్నట్లు తెలిపారు. ఆక్సిలరీ లింఫ్ నోడ్ బయాప్సీ ద్వారా ఆమెకు రొమ్ము, గర్భాశయం రెండింటిలోనూ కేన్సర్ ఉన్నట్లు తేలిందన్నారు. చికిత్స ప్రణాళికలో నియో అడ్జువాంట్ కెమోథెరపీ, కణుతులను కుదించడానికి టార్గెటెడ్ థెరపీ, తర్వాత గర్భాశయం, రొమ్ము కణజాలాన్ని తొలగించడానికి శస్త్రచికిత్స చేసినట్లు తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం ఛాతికి రేడియోథెరపీతో పాటు టార్గెటెడ్ థెరపీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కఠినమైన చికిత్స ప్రోటోకాల్‌ను అనుసరించి, చికిత్సను విజయవంతంగా పూర్తి చేయడం పట్ల సిటిఎస్‌ఐ దక్షిణాసియా సిఇఒ హరీష్ త్రివేది, ఎఒఐ ఆర్ సిఒఒ మహేంద్ర రెడ్డి వైద్యులకు అభినందనలు తెలిపారు.

వ్యభిచార గృహంపై దాడి

ప్రజాశక్తి - మైలవరం : మైలవరంలో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న వ్యభిచారగృహంపై సిఐ దాడి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శనివారం దాడి చేశారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం మైలవరానికి చెందిన ఒక నిర్వాహకురాలు, నూజివీడుకు చెందిన ఇద్దరు వ్యక్తులు కలిసి స్థానిక ఎస్‌విఎస్ నగర్‌లోని ఒక ఇంటిలో వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు దాడి చేసి వారిని అరెస్టు చేశామన్నారు. ఈ దాడిలో ఎస్ఐ కె.సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

కెజిబివి కార్యదర్శి ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మండల పరిధిలోని రంగాపురం కస్తూరిబాయి గాంధీ విద్యాలయంలో కస్తూరిబాయి గాంధీ విద్యాలయాల కార్యదర్శి దేవానందరెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పదోతరగతి విద్యార్థినులకు పరీక్ష నిర్వహించి స్వయంగా పేపర్లను మూల్యాంకనం చేశారు. అనంతరం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు పలు సూచనలు చేశారు. జిల్లా జిసిడిఒ శాంతి, ప్రిన్సిపాల్ శ్యామల పాల్గొన్నారు.

నేషనల్ గేమ్స్‌కు ఎంపికైన శ్రీనిధికి సన్మానం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఇటీవలే శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో 100 మీటర్ల హర్డిల్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి రజతం సాధించి, జాతీయ స్థాయికి ఎంపికైన డి.శ్రీనిధిని, కోచ్ ఎం.అనిల్ కుమార్‌ను ఎంఎల్‌ఎ శ్రీరాం తాతయ్య సన్మానించారు. నవంబర్ 26 నుండి 30 వరకు ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో జరగనున్న ఈ పోటీల్లో జయంతిపురంలోని శ్రీమతి సేతు రామమ్మాల్ పాఠశాల విద్యార్థిని శ్రీనిధి పాల్గొనబోతున్న సందర్భంగా శనివారం తాతయ్యను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా తెలిశారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ శ్రీనిధి సాధించిన ఈ విజయం మన జిల్లాకు ఎంతో గర్వకారణమన్నారు. జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, పాఠశాల ప్రిన్సిపల్ శానం ఏలేశ్వరరావు, కోచ్ ఎం.అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాదంతో కండరాలకు మేలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : బాదంపప్పులను క్రమం తప్పకుండా తినడం వల్ల కండరాల పనితీరు మెరుగుపడటం, నొప్పి, కండరాల దెబ్బతినడం తగ్గి.. వ్యాయామం తర్వాత కోలుకోవడానికి సహాయపడుతుందని ప్రముఖ పోషకాహార నిపుణులు రాజేష్..ఎ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో పోషకాహారం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యాయామం తర్వాత కోలుకోవటాన్ని బాదం ఎలా ప్రభావితం చేస్తుందో, అన్వేషించే శాస్త్రీయ ఆధారాలను పెంచుతుందన్నారు. మునుపటి అధ్యయనాలు అలసట, వ్యాయామ జీవక్రియ భావాలపై బాదం ప్రభావాన్ని పరిశోధించాయని వివరించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.